ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



ఆదివారం, 15 నవంబర్ 2026 | Sunday 15 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 205 | Vol.No 28 Issue No .205 | Hyderabad | www.visionandhra.in

ప్రజాస్వామ్య పరిరక్షణకు

ప్రపంచమంతా ఏకం కావాలి



హైదరాబాద్ భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



70 దేశాల ప్రతినిధుల సమక్షంలో రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయంపై ప్రసంగం

వీసాల రద్దుతో సమ్మిట్‌ను అడ్డుకునే ప్రయత్నం జరిగిందని ఆరోపణ

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల నుంచి వచ్చిన వెయ్యి మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, ప్రభావశీలురు ఒకే వేదికపైకి వచ్చిన భారత్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన ఉద్వేగభరిత ప్రసంగానికి సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.

"తెలంగాణకు, హైదరాబాద్‌కు స్వాగతం"

తెలంగాణకు, అద్భుతమైన రాజధాని నగరం హైదరాబాద్‌కు మీ అందరికీ స్వాగతం అంటూ రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ఎంతో ఆత్మీయంగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఒకే ఆలోచనా ధోరణి కలిగిన వ్యక్తులను, ప్రభావశీలురను ఒకే వేదికపైకి తీసుకురావడానికి భారత్ సమ్మిట్ గొప్ప వేదిక అని అన్నారు.



ఈ సమ్మిట్ కేవలం ఒక సదస్సు కాదని, ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే వారందరికీ ఇది ఒక సంకల్ప వేదిక అని అభివర్ణించారు. వివిధ దేశాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతులు అయినా, ప్రజల ఆకాంక్షలు మాత్రం ఒక్కటే అని అన్నారు.

వీసాల రద్దుపై సంచలన ఆరోపణ

70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులను ఆహ్వానించామని, అయితే కేంద్ర ప్రభుత్వం వారిలో చాలామందికి వీసాలను రద్దు చేసిందని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. ఈ సమ్మిట్ జరగకుండా అడ్డుకునేందుకు 06



తెలంగాణ కాంగ్రెస్ లో
భూకంపం!

- మీనాక్షి నటరాజన్ కు షాక్
- సందీప్ కు పగ్గాలు!

- ఉన్నత చదువుల పేరుతో విదేశాలకు మీనాక్షి
- తెర వెనుక అసలు కథ ఏంటి?
- అధిష్ఠానం సంచలన నిర్ణయం వెనుక ఆంతర్యం! 06



తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భరోసా..
పాలసీ పెరాలసీకి తావులేదు

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం 02
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల తెలంగాణగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్‌రెడ్డి







నాడు రాహుల్ ఇచ్చిన మాట... నేడు తెలంగాణలో చరిత్ర!

దేశంలోనే మొట్టమొదటి గిగ్ వర్కర్ల చట్టం అమలు

- లక్షలాది మంది కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగు!

గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల ఆరోగ్య బీమా, ప్రత్యేక బోర్డు, గుర్తింపు కార్డులు, రెస్ట్ హౌస్ లు!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నవంబర్ 14 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. మాజీ ప్రధాని, భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున, ఆయన ముని మనవడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా దేశంలోనే మొట్టమొదటి గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమలుకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ లోని జయభేరి గ్రౌండ్ లో జరిగిన గిగ్ వర్కర్స్ మహాసభకు వేలాది మంది గిగ్ వర్కర్లు తరలివచ్చారు. స్విగ్గీ, జొమాటో, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, ఊబర్, ఓలా, ర్యాపిడో డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలతో సహా సభకు హాజరయ్యారు. వేదికపై రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యారు. సభా ప్రాంగణం అంతా "రాహుల్ గాంధీ జిందాబాద్", "గిగ్ వర్కర్లకు న్యాయం జరగాలి" అనే నినాదాలతో దద్దరిల్లింది. 06



"నేను రాహుల్ గాంధీ వెనుక పరిగెడితే
మీకెందుకు బాధ?

- రాహుల్ వెనుక పరుగు...
- రాజకీయాల్లో పెద్ద దుమారం!

పరిగెత్తడం నాకు మహాభాగ్యం!"

- మహేష్ కుమార్ గౌడ్ సంచలన కౌంటర్!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

భారత్ సమ్మిట్ కోసం తెలంగాణకు విచ్చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో జరిగిన ఒక చిన్న ఘటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపింది. రాహుల్ గాంధీ ముందు స్కూటీపై వెళ్తుంటే, వెనుక టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి పరిగెడుతూ



వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వీడియో చూసిన వారు రకరకాలుగా స్పందిస్తున్నారు. 02

అన్నదానం – ఆరోగ్యదానం – విద్యాదానం...
మూడు దానాల సేవామూర్తి బుసెట్టి నటరాజ్!

- పేద ఇంట్లో పుట్టి, ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత ప్రస్థానం!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర – ప్రత్యేక కథనం):

"మనిషి బతికేది తన కోసం కాదు... పది మంది కోసం బతికినప్పుడే ఆ జన్మకు సార్థకత" - ఈ మాటను నిజం చేసి చూపించిన వ్యక్తి బుసెట్టి నటరాజ్. కొల్లాపూర్ లో ఒక చిన్న ఇంట్లో, భూమీ మిల్లు కార్మికుడి కుమారుడిగా పుట్టిన ఆ బాలుడు, నేడు మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో హెల్త్ ఎడ్యుకేటర్ గా, వేలాది మంది ఆరోగ్యానికి దిక్సూచిగా, వందలాది మంది విద్యార్థులకు మార్గదర్శిగా, శివ స్వాములకు అన్నం పెట్టే అన్నదాతగా నిలిచాడంటే అది సామాన్య విషయం కాదు. అది 33 ఏళ్ల తపస్సు ఫలితం! 02

జేఎన్‌టీయూ కళాశాలలో
మెగా జాబ్‌మేళా...

- సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దామోదర్ పిలుపు...



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర. నవంబర్14:- నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చోరవ తీసుకున్నారు. ఇందులో భాగంగానే చౌటకూర్ మండలం 02

చీ-కన్వెన్షన్ కూల్చివేత వెనుక
అసలు కథ ఏంటి?



ఈటెల బాంబ్ పేల్చబోతున్నారా?

- "కూలగొట్టి అంతకంటే ఎక్కువ లబ్ధి చేకూర్చారు
- ఆధారాలతో సహా బయటపెడతాం!"
- "సోషల్ మీడియాలో కోట్లు ఖర్చు చేసి హైడ్రా గొప్పదని ప్రచారం చేస్తున్నారు!"
- బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన ఆరోపణలు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 14, (విజన్ ఆంధ్ర):

తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ హైడ్రా, చీ-కన్వెన్షన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీశాయి. హైడ్రా కూల్చివేతలపై ఆయన చేసిన ఆరోపణలు, ప్రభుత్వ తీరుపై వేసిన ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. 02



సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

టాలీవుడ్ లో విషాదం

అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన గిరిబాబు

గిరిబాబు వయసు 80 సంవత్సరాలు

600కి పైగా చిత్రాల్లో నటించిన గిరిబాబు

హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స 02

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామనడం పెద్ద జోక్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా

కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని విమర్శ

గతంలో ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్ల అమలు ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన గిగ్ వర్కర్ల సంక్షేమ పథకంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ నోట పలికేవన్నీ గాలి మాటలేనని ఆయన విమర్శించారు. 02



తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అంటూ ఎక్స్ వేదికగా ధ్వజం

420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సూటి ప్రశ్నలు

హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై 02
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో



సోమశిల అమరవీరులకు
ఘన నివాళి

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):

రాష్ట్ర పోలీసు చరిత్రలో మరవలేని విషాద ఘట్టం సోమశిల దుర్ఘటనకు నేటితో 33 సంవత్సరాలు పూర్తయ్యాయి. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు, ఐపీఎస్‌తో సహా 9 మంది పోలీసు అమరవీరులకు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఘనంగా నివాళులర్పించారు. 02

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలీవుడ్ పరిశ్రమలో విషాద ఛాయలు అలముకున్నాయి. గిరిబాబు పూర్తి పేరు యర్రా శేషగిరిరావు. ఆయన 1946 జూన్ 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించారు. చిన్నతనం నుంచే నాటకాలు, కళారంగంపై ఉన్న ఆసక్తితో ఆయన సినిమా రంగం వైపు అడుగులు వేశారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ఆయన నటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. ప్రారంభంలో కథానాయకుడిగా కొన్ని సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ప్రతినాయకుడిగా (విలన్), హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి తనదైన ప్రత్యేక శైలితో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో గిరిబాబు 600కు పైగా చిత్రాల్లో నటించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, మోహన్ బాబు వంటి అగ్ర కథానాయకులందరితోనూ కలిసి నటించిన అనుభవం ఆయన సొంతం. 1977లో వచ్చిన పౌరాణిక చిత్రం 'కురుక్షేత్రం'లో దుశ్శాసనుడి పాత్రలో ఆయన చూపిన నటన ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోయింది. ఆ తర్వాత జ్యోతి, మెరుపు దాడి, పసివాడి ప్రాణం, బాలగోపాలుడు, హలో బ్రదర్, సిసింద్రి, లిటిల్ సోల్జర్స్, నిన్నే పెళ్లాడతా, చంద్రలేఖ, నువ్వే కావాలి వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలను పోషించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరం హీరోల చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. మహేశ్ బాబు 'అతడు' చిత్రంలో హీరోయిన్ తండ్రిగా ఆయన చేసిన నటన విశేష ఆదరణ పొందింది. అలాగే గమ్యం, అ ఆ, గీత గోవిందం, డిస్కో రాజా, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, జాతి రత్నాలు వంటి సినిమాల్లో విభిన్న పాత్రలతో చివరి వరకూ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. గిరిబాబు కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా పరిశ్రమకు విశేష సేవలందించారు. ఆయన స్వీయ దర్శకత్వంలో 'రణరంగం' (1985), 'ఇంద్రజిత్' (1990), 'నీ సుఖమే నే కోరుతున్నా' (2008) వంటి సినిమాలు తెరకెక్కాయి. అలాగే 'మెరుపు దాడి', 'దేవతలారా దీవించండి' వంటి పలు చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. గిరిబాబు మరణం పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. గిరిబాబుకు ఇద్దరు సంతానం కాగా, పెద్ద కుమారుడు రఘుబాబు ప్రముఖ కమెడియన్ గా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు బోసుబాబు గతంలో ఓ చిత్రంలో నటించారు. గిరిబాబు అర్ధాంగి శ్రీదేవి 2018లో కన్నుమూశారు.

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటివరకు గాలి మూటలుగానే మిగిలిపోయిన మాట వాస్తవం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌ల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత హామీలను నెరవేర్చకుండా పక్కనపెట్టేసి, ఇప్పుడు కొత్తగా మరో హామీ ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు.(రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సరిగ్గా కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా ఆసుపత్రులలో సరిగ్గా పనిచేయడం లేదని ఆయన గుర్తుచేశారు. ఉన్న పథకాలకే దిక్కులేకుండా చేసి, కొత్తగా గిగ్ వర్కర్లకు బీమా, ఆరోగ్య భద్రత కల్పిస్తామంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని సంజయ్ స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం' పచ్చి అబద్ధాల పుట్ట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ... కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, మూడేళ్లలో రూ. 5,000 కోట్లు కూడా కేటాయించలేదని కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని కూడా గాలికి వదిలేశారని మండిపడ్డారు. అలాగే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 10 వేల ఉద్యోగాలతో సరిపెట్టారని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తం సాయం, మైనార్టీల నిధుల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, రైతుల సమస్యలపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన
వాల్మీకి సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఉమ్మల్ల రాములు



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(విజన్ ఆంధ్ర)
వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చాలని వాల్మీకి సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఉమ్మల్ల రాములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ సామాజిక వర్గానికి తగిన రాజ్యాంగపరమైన గుర్తింపు, హక్కులు కల్పించాలని కోరుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

అసెంబ్లీ తీర్మానం ఉన్నా అమలు ఎందుకు?

తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చెల్లప్ప కమిషన్ సిఫార్సు చేయడంతో పాటు, రాష్ట్ర అసెంబ్లీలో కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయినప్పటికీ కేంద్ర స్థాయిలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

ప్రాంతాలను బట్టి భిన్నమైన గుర్తింపు తగదు

కర్ణాటకతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వాల్మీకి సామాజిక వర్గానికి ఎస్టీ గుర్తింపు ఉన్నప్పుడు.. అదే సామాజిక నేపథ్యం కలిగిన తెలంగాణలోని వాల్మీకి బోయలకు ఆ హక్కు ఎందుకు కల్పించడం లేదని ఉమ్మల్ల రాములు ప్రశ్నించారు. ఒకే సామాజిక వర్గానికి ప్రాంతాలను బట్టి భిన్నమైన గుర్తింపు ఉండటం తమలో తీవ్ర ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.వాల్మీకి బోయల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను సమగ్రంగా పరిగణనలోకి తీసుకొని.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తగిన న్యాయం చేయాలని కోరారు. తమ డిమాండ్ నెరవేరే వరకు, వాల్మీకి బోయలకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

సోమశిల అమరవీరులకు ఘన నివాళి

పరదేశి నాయుడు సర్కిల్ వద్ద నివాళి
మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశి నాయుడు సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు. ఆ సమయంలో కార్యాలయ ప్రాంగణ మంతా భావోద్వేగభరిత వాతావరణం నెలకొంది. వీరుల త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ అందరూ మౌనం పాటించారు.

ఆ నల్లని రోజు - 1993 నవంబర్ 14

1993 నవంబర్ 14న సోమశిలలో విధి నిర్వహణకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో అప్పటి జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు సహా మొత్తం 9 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వీరమరణం పొందారు.
ఆ రోజు మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఒక జిల్లా ఎస్పీ స్థాయి అధికారి సహా 9 మంది ఒకేసారి అమరులు కావడం అప్పట్లో రాష్ట్రాన్ని కుదిపేసింది. ఈ ఘటన రాష్ట్ర పోలీసు చరిత్రలో ఒక విషాదకర ఘట్టంగా నిలిచిపోయింది. 33 ఏళ్ల గడిచినా ఆ వీరుల త్యాగం మహబూబ్‌నగర్ ప్రజల గుండెల్లో ఇంకా సజీవంగానే ఉంది. ప్రతి ఏటా నవంబర్ 14 వస్తే చాలు, ఆ వీరులను స్మరించుకుంటూ పోలీసు శాఖ నివాళులు అర్పిస్తోంది.

అమరులైన 9 మంది వీరులు:

1. పరదేశి నాయుడు – ఐపీఎస్, జిల్లా ఎస్పీ
2. కిషోర్ కుమార్ – ఎస్ఐ
3. శివ ప్రసాద్ – ఎస్ఐ
4. రంగారెడ్డి – హెడ్ కానిస్టేబుల్
5. ఎన్. ప్రసాద్ – కానిస్టేబుల్
6. సుభాన్ – కానిస్టేబుల్
7. జహీట్ ఇక్బాల్ – కానిస్టేబుల్
8. జయరాములు – కానిస్టేబుల్
9. షేక్ హైదర్ – కానిస్టేబుల్

ఈ తొమ్మిది మందిలో ఎస్పీ నుంచి కానిస్టేబుల్ వరకు అందరూ ఉన్నారు. హోదాతో సంబంధం లేకుండా విధి నిర్వహణలో అందరూ ఒకేలా ప్రాణాలు అర్పించారు. అందుకే వీరి త్యాగం పోలీసు శాఖలో ఎంతో గొప్పదిగా చెప్పుకుంటారు.

"వారి త్యాగం మాకు ఆదర్శం" - ఎస్పీ జానకి

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, అమర పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారు చూపిన ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ నేటి తరం పోలీసులకు ఆదర్శమని పేర్కొన్నారు.
పోలీసు ఉద్యోగం కేవలం ఉద్యోగం కాదని, అది ప్రజల రక్షణ కోసం చేసే సేవ అని అన్నారు. పోలీసు సిబ్బంది ఆత్మస్థైర్యంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలను ఎప్పటికీ మర్చిపోమని, వారికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది హాజరు

ఈ కార్యక్రమంలో AR అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఇన్నూ వెంకటేశ్వర్లు, ఇజ=దీ ఇన్నూ రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, RI లు నగేష్, కృష్ణయ్య, అశోక్ కుమార్, RSI లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు శాఖలో వీరమరణం పొందిన వారిని స్మరించుకోవడం కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ప్రతి పోలీసుకు స్ఫూర్తినిచ్చే సంకల్పమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. సోమశిల వీరుల త్యాగం భవిష్యత్ తరాల పోలీసులకు ఎల్లప్పుడూ దారిదీపంగా నిలుస్తుందని అన్నారు.

అన్నదానం - ఆరోగ్యదానం - విద్యాదానం... మూడు దానాల సేవామూర్తి బుసెట్టి నటరాజ్!

అమ్మ నాన్న ఇచ్చిన ఆస్తి - సంస్కారం!

తండ్రి రామాంజనయ్య శెట్టి ఖాదీ క్లాత్ మిల్లులో ప్రైవేట్ ఉద్యోగి. తల్లి ఇంద్రావతి. డబ్బు లేకపోయినా, ఇంట్లో ప్రేమకు, సంస్కారానికి కొదవ లేదు. చిన్నప్పటి నుంచి నటరాజ్ కు ఒకే మాట చెవిలో మోగుతూ ఉండేది – "కష్టపడు, చదువు, నలుగురికి ఉపకారం చెయ్యి."
ఆ మాటనే మంత్రంగా చేసుకున్నారు. గాంధీ మెమోరియల్ హైస్కూల్ లో పదో తరగతి, రిడ్ కాలేజీలో ఇంటర్, ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ, గాంధీ మెడికల్ కాలేజీలో శానిటరీ ఇన్ స్పెక్టర్ శిక్షణ, మళ్ళీ ఎం.ఏ. సోషియాలజీ, బాంబే IIPS నుంచి డిప్లొమా ఇన్ హెల్త్ ప్రమోషన్ ఎడ్యుకేషన్... చదువు ఆగలేదు, ఎందుకంటే సేవ చేయాలనే ఆకలి ఆగలేదు.
ఒక టీచర్ గా మొదలై... ప్రజారోగ్య యోధుడిగా!
1990-91లో కొల్లాపూర్ ZPHS బాలికల పాఠశాలలో ఫస్ట్ ఎయిడ్ ఇన్ స్ట్రక్టర్ గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పిల్లలకు దెబ్బ తగిలితే కట్టు కట్టడం నేర్పే ఆ టీచర్, 1991లో వైద్య ఆరోగ్య శాఖలోకి అడుగుపెట్టి, ప్రజల ప్రాణాలు కాపాడే యోధుడిగా మారారు.
వంగూరు గ్రామాలలో 11 ఏళ్లు హెల్త్ అసిస్టెంట్ గా, గంగాపూర్ లో 3 ఏళ్లు, మిడ్జిల్ లో హెల్త్ సూపర్ వైజర్ గా 3 ఏళ్లు, చించోడ్ లో హెల్త్ ఎడ్యుకేటర్ గా, ఆ తర్వాత కల్వకుర్తి డిప్యూటీ డీఎంహెచ్ ఓ కార్యాలయంలో ఏకంగా 12 ఏళ్లు... ఎక్కడ పనిచేసినా "నటరాజ్ గారు వచ్చారు" అంటే ప్రజలకు భరోసా. "ఆయన చెబితే వినాలి" అంటే సిబ్బందికి గౌరవం.

పల్స్ పోలియో నుంచి కరోనా వరకు - ప్రతి యుద్ధంలో సైనికుడు!

1994 నుంచి పల్స్ పోలియో దగ్గర నుంచి మొదలుపెడితే... హెపటైటిస్-బీ, పెంటావాలెంట్, IMNCI, HBNC, HBYC, IPV, NCD, PCPNDT, RBSK, COVID`19 వ్యాక్సినేషన్ వరకు – ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ గా, IEC శిక్షకుడిగా వేలాది మందికి శిక్షణ ఇచ్చారు.
ముఖ్యంగా కరోనా కాలంలో... ప్రపంచమంతా భయంతో ఇళ్లలో బంధీ అయినప్పుడు, నటరాజ్ డివిజన్ మానిటరింగ్ ఆఫీసర్ గా వీధి వీధి తిరిగారు. కోవిడ్ కేసుల పర్యవేక్షణ, వ్యాక్సిన్ పై అపోహలు తొలగించడం, ప్రజలకు ధైర్యం చెప్పడం... ఆ రోజుల్లో ఆయన పడిన కష్టాన్ని కల్వకుర్తి ప్రజలు ఇప్పటికీ కళ్లకు కట్టినట్లు చెబుతారు.

కార్తీక మాసం వస్తే చాలు - శివ స్వాములకు అన్నదాత!

ఆరోగ్య సేవ ఒక్కటే కాదు, భక్తి సేవలోనూ నటరాజ్ అందరికంటే ముందు.
గత లిఐదు సంవత్సరాలుగా కల్వకుర్తి పట్టణంలో కార్తీక మాస దీక్షలో ఉన్న శివ స్వాములకు ఒకరోజు అన్నప్రసాద కార్యక్రమాన్ని తన సొంత ఖర్చుతో, కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నారు.
"అన్నదానం కంటే గొప్ప దానం లేదు. శివ దీక్షలో ఉన్న స్వామికి అన్నం పెడితే ఆ పుణ్యం మన కుటుంబాన్ని కాపాడుతుంది" అని నటరాజ్ నమ్మకం. అందుకే ప్రతి ఏటా కార్తీక మాసంలో ఒక రోజును శివ స్వాముల కోసం కేటాయిస్తారు. కల్వకుర్తి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వందలాది మంది స్వాములు ఆ అన్నప్రసాదం స్వీకరించి, "నటరాజ్ కుటుంబం చల్లగా ఉండాలి" అని మనసారా దీవిస్తారు. ఆ దీవెనలే తనకు అసలైన ఆస్తి అంటారు నటరాజ్.

విద్యార్థుల భవిష్యత్తు కోసం...

2010 నుంచి AVOPA జడ్చర్లతో కలిసి పదో తరగతి విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ, చెస్ పోటీలు, మెరిట్ మెడల్స్, పేదలకు ఆహార పంపిణీ... ఇలా ఎన్నో కార్యక్రమాలు. "ఒక విద్యార్థి బాగుపడితే ఒక కుటుంబం బాగుపడుతుంది. ఒక కుటుంబం బాగుపడితే ఒక ఊరు బాగుపడుతుంది" – ఇదే ఆయన సిద్ధాంతం.

కుటుంబమే ఆయన బలం!

ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఆయన వెనుక కొండలా నిలిచింది భార్య శోభారాణి, కుమార్తె మానస, కుమారుడు నమ్రుత్. భార్య సహకారం లేకపోతే ఏ మగాడు ఇంత సేవ చేయలేడని నటరాజ్ సగర్వంగా చెబుతారు.

విజన్ ఆంధ్ర సెల్యూట్!

ఆరోగ్య అవగాహన ప్రతి కుటుంబానికి చేరాలి... విద్య ప్రతి విద్యార్థికి అందాలి... అన్నం ప్రతి ఆకలి ఉన్నవాడికి అందాలి... ఇదే బుసెట్టి నటరాజ్ జీవిత లక్ష్యం.
ఉద్యోగం చేస్తూనే సేవ చేసేవారు చాలా మంది ఉంటారు. కానీ సేవ కోసమే ఉద్యోగం చేసేవారు అరుదు. అలాంటి అరుదైన సేవామూర్తి బుసెట్టి నటరాజ్ కు విజన్ ఆంధ్ర తరఫున హృదయపూర్వక అభినందనలు, సెల్యూట్!

ఆయన కథ నేటి యువతకు స్ఫూర్తి. రేపటి తరానికి దారిదీపం.

"నేను రాహుల్ గాంధీ వెనుక పరిగెడితే మీకెందుకు బాధ?

సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

భారత్ సమ్మిట్‌లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో రాహుల్ గాంధీ స్కూటీ నడుపుతూ ముందుకు వెళ్తున్నారు. ఆ సమయంలో ర్యాలీలో ఉన్న నేతలు, కార్యకర్తలు ఆయన వెనుకే నడుస్తూ, పరిగెడుతూ వస్తున్నారు. అందులో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా ఉన్నారు. వారు పరిగెడుతూ వెళ్తున్న దృశ్యాన్ని ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది క్షణాల్లో వైరల్ అయిపోయింది.
ఈ వీడియోపై ప్రతిపక్షాలు, నెటిజన్లు, పార్టీ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. "రాహుల్ గాంధీకి పర్సనల్ బాడీ గార్డులుగా మహేష్ కుమార్ గౌడ్, వివేక్ వెంకటస్వామి" అంటూ ట్రోల్స్, మీమ్స్ వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రి స్థాయి నేతలు ఇలా పరిగెత్తడం ఏంటని విమర్శలు వచ్చాయి. పీసీసీ అధ్యక్షుడికి, మంత్రికి ఇంతకంటే పని లేదా? అంటూ కొందరు ఎద్దేవా చేశారు. మరికొందరు కాంగ్రెస్‌లో నేతలకు స్వేచ్ఛ లేదని, అధిష్టానం ముందు అంతా తలవంచాల్సిందేనని వ్యాఖ్యానించారు.

వివాదంపై మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ క్లారిటీ!

వివాదం ముదురుతుండటంతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చారు. విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆయన మాటలు ఇప్పుడు మరింత వైరల్ అవుతున్నాయి.
"నేను రాహుల్ గాంధీ వెనుక పరిగెడితే మీకెందుకు బాధ?" అని మహేష్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ వెనుక పరిగెత్తడం మహాభాగ్యమని ఆయన అన్నారు. "నేను ఫిట్‌గా ఉన్నాను కాబట్టే పరిగెత్తాను" అని నవ్వుతూ చెప్పారు.
అంతేకాదు, "నేను పక్కన లేనట్టు గుర్తించి రాహుల్ గాంధీ నన్ను పిలిచి జాతీయ, అంతర్జాతీయ విషయాల గురించి మాట్లాడాడు" అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. రాహుల్ తనను పిలిచి మాట్లాడటమే తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఆ క్షణం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. తన నాయకుడి వెనుక నడవడం, పరిగెత్తడం తనకు గర్వకారణమని స్పష్టం చేశారు.

అసలు ఆ క్షణం ఏం జరిగింది?

భారత్ సమ్మిట్‌లో భాగంగా రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ముందు స్కూటీ పై రాహుల్ గాంధీ వెళ్లగా, ర్యాలీ వేగం అందుకోవడంతో వెనుక ఉన్న నేతలు కొంత దూరం పరిగెత్తాల్సి వచ్చింది. భద్రతా సిబ్బంది కూడా అలాగే పరిగెడుతూ వచ్చారు. అందులో మహేష్ కుమార్ గౌడ్, వివేక్ వెంకటస్వామి కూడా ఉన్నారు. కానీ ఆ కొన్ని సెకన్ల వీడియోను మాత్రమే కట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో వివాదం మొదలైంది. పూర్తి వీడియో చూస్తే అది సహజంగా జరిగిన ఘటన అని అర్థమవుతుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

కాంగ్రెస్ వర్గాల్లో మద్దతు

కాంగ్రెస్ నేతలు మహేష్ కుమార్ గౌడ్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. నాయకుడి పట్ల అభిమానంతో పరిగెత్తడంలో తప్పేముందని ప్రశ్నిస్తున్నారు. అది బానిసత్వం కాదు, అభిమానం, క్రమశిక్షణ, విధేయత అని అంటున్నారు. రాహుల్ గాంధీ కోసం ఎంత దూరమైనా పరిగెత్తడానికి సిద్ధమని కార్యకర్తలు అంటున్నారు. మహేష్ గౌడ్ ఫిట్‌నెస్‌ను కూడా చాలామంది ప్రశంసిస్తున్నారు. ఈ వయసులో కూడా ఆయన అలా పరిగెత్తడం ఆయన ఫిట్‌నెస్‌కు నిదర్శనమని అంటున్నారు.

ప్రతిపక్షాల విమర్శలు

మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం దీన్ని కాంగ్రెస్‌లో నేతల పరిస్థితికి నిదర్శనంగా చూపుతున్నాయి. పదవుల్లో ఉన్న వారు కూడా రాహుల్ ముందు ఇలా పరిగెత్తాల్సి వస్తోందని ఎద్దేవా చేస్తున్నారు. తెలంగాణ ప్రజల కోసం పరిగెత్తాల్సిన నేతలు ఢిల్లీ నేతల వెనుక పరిగెడుతున్నారని విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ వీడియోను షేర్ చేస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు.

ఇప్పుడు చర్చ ఏంటి?

ఏదేమైనా మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన క్లారిటీతో ఈ వివాదానికి తెరపడుతుందా? లేక మరింత చర్చకు దారి తీస్తుందా? అనేది చూడాలి. ఒక వైపు అభిమానం అంటున్న కాంగ్రెస్, మరోవైపు బానిసత్వం అంటున్న ప్రతిపక్షాలు. ఈ చర్చ సోషల్ మీడియాలో ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్ గాంధీ పర్యటనలో ఇదే ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భరోసా.. పాలసీ పెరాలసీకి తావులేదు

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడుల విషయంలో రాష్ట్రంలో ఎలాంటి అనిశ్చితికి తావులేదని, పాలసీ పెరాలసీకి చోటు లేదని పేర్కొన్నారు. భూమి, నీరు, అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.
2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు.

వైద్య రంగానికి రూ.12 వేల కోట్లు

విద్య, వైద్యం, పరిశ్రమలు, సేవారంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏటా సుమారు రూ.2,500 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించామని, మిగతా టిమ్స్ ఆస్పత్రులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్ఆర్ఆర్ చుట్టూ పారిశ్రామిక అభివృద్ధి

రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లో సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా 160 కిలోమీటర్ల రహదారికి టెండర్లు ఆహ్వానించినట్లు చెప్పారు. దేశంలోని బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్‌లోనే జరుగుతోందని వెల్లడించారు. ప్రముఖ ఫార్మా సంస్థ ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడికి ముందుకొస్తోందని తెలిపారు.

డిసెంబర్ 7 నుంచి గ్లోబల్ సమ్మిట్

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు పారిశ్రామికవేత్తలకు ఎలాంటి వివక్ష లేకుండా పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

మూసీ ప్రక్షాళనతో ప్రజారోగ్యానికి భరోసా

మూసీ కాలుష్యం, ఫ్లోరైడ్ సమస్యలు నల్గొండ జిల్లా ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి మూసీ ప్రక్షాళన అవసరమని పేర్కొన్నారు. పీహెచ్ఎఫ్ఐ ప్రాజెక్టును 2028 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని, తాను బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

చీ-కన్వెన్షన్ కూల్చివేత వెనుక అసలు కథ ఏంటి?

చీ-కన్వె

సంపాదకీయం

డీలిమిటేషన్ అడుగులు

దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారిన డీలిమిటేషన్ బిల్లు, 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ఇప్పటికీ రాష్ట్రపతి అధికారికంగా ముగించకపోవడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. భారతదేశంలో ఇప్పటివరకు 1952, 1963, 1973 మరియు 2002 సంవత్సరాల్లో డీలిమిటేషన్ కమిషన్లు ఏర్పాటయ్యాయివర్షాకాల సమావేశాలు ఇంకా ప్రొరోగ్ కానందున, కొత్త సమావేశాల కోసం 14 రోజుల గడువు అవసరం లేకుండా కేవలం 48 గంటల ముందుగా ఎంపీలకు సమాచారం ఇచ్చి ప్రత్యేక భేటీని నిర్వహించే వెసులుబాటు ప్రభుత్వానికి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకేతాలు ఇచ్చారు.సాధారణంగా పార్లమెంట్ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుండి నాలుగు రోజుల్లోనే రాష్ట్రపతి సభను ప్రొరోగ్ చేస్తారు. కానీ, ఈసారి వర్షాకాల సమావేశాలు వాయిదా పడి 90 రోజులకు చేరువవుతున్నా సభను అధికారికంగా ముగించకపోవడంతో 2008 నాటి 87 రోజుల రికార్డు సైతం బద్దలైంది. గత ఏప్రిల్ 17న జరిగిన ప్రత్యేక సమావేశంలో లోక్‌సభ స్థానాలను 543 నుండి 850 వరకు పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ లభించకపోవడంతో అది వీగిపోయింది.ఈ నేపథ్యంలో, ఈసారి పక్కా సంఖ్యాబలాన్ని కూడగట్టుకుని, ఎప్పుడైనా సరే 48 గంటల షార్ట్ నోటీసుతో సభను సమావేశపరిచి బిల్లును గట్టెక్కించాలని కేంద్రం వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. జనాభాకు అనుగుణంగా రాష్ట్రంలో పలు దఫాలు అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరుగుతూ, తగ్గుతూ వస్తోంది. 1952, 1955 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో కొన్ని ఉమ్మడి నియోజకవర్గాలుగా ఉండేవి. వీటిలో ఒకరు సాధారణ అభ్యర్థి, మరొకరు రిజర్వుడు అభ్యర్థిగా ఉండేవారు. ఆ తరువాత ఈ విధానం మారిపోయింది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను విభజించాలన్న డీ లిమిటేషన్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాల సంఖ్య పెరిగింది.ప్రస్తుతం 175 నియోజకవర్గాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ వివిధ ఎన్నికల సమయంలో ఏ విధంగా పెరిగిందో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. 1955లో 245 నియోజకవర్గాలుగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఎన్నికలకు 300 స్థానాలకు చేంది తర్వాత మళ్లీ తగ్గిపోయింది. దీనికి కారణం జనాభా పెరుగుదల మేరకు డీ లిమిటేషన్ సిఫార్సులే.ఎంతమంది ప్రజలకు ఎంతమంది ప్రజాప్రతినిదులు ఉండాలన్న రాజ్యాంగ నిబంధనల మేరకు డీ లిమిటేషన్ అమల్లోకి వచ్చింది. దేశంలో 1952 నాటికి 494 పార్లమెంటు స్థానాలు ఉండేవి 1962లో 522 పార్లమెంటు స్థానాలు, 3,771 అసెంబ్లీ స్థానాలకు పెరిగాయి. 1972లో 543 పార్లమెంటు స్థానాలు 3,997 అసెంబ్లీ స్థానాలుండగా ఆ సంఖ్య 2002లో 543 పార్లమెంటు స్థానాలకు, 4,123 అసెంబ్లీ స్థానాలకు చేరింది. ప్రతి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్య మారుతుంటుంది. 1953లో చంద్రశేఖర అయ్యర్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా 1973లో జేఎల్ కపూర్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా పార్లమెంటు సభ్యులుండాలన్న ప్రతిపాదనలతో సంఖ్య పెరిగింది 2002లో నియమితులైన కులదీప్ సింగ్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన సిఫార్సులు 2008 నుంచి అమల్లోకి వచ్చాయి.మరోవైపు, కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. 2026 నాటికి జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియే 'డీలిమిటేషన్' ఇది మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడి ఉంది. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో స్థానాలు పెరిగి, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల (తెలుగు రాష్ట్రాలతో సహా) ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.2026 తర్వాత జనాభా గణన ఆధారంగా లోక్‌సభ స్థానాల సంఖ్య 543 నుండి సుమారు 850 వరకు పెరిగే అవకాశం ఉంది. నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ బిల్లు) ప్రకారం, డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలులోకి వస్తాయి. జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో స్థానాలు పెరుగుతాయి, కానీ జనాభా నియంత్రణ పాటించిన తెలుగు రాష్ట్రాలు , కేరళ, తమిళనాడు రాష్ట్రాల ప్రాతినిధ్యం (లోక్‌సభ సీట్లు) తగ్గుతుందనే భయం ఉంది. అభివృద్ధి, జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలను నష్టపరిచే విధంగా ఈ విభజన ఉండకూడదని పలువురు ఎంపీలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ బిల్లుపై రాజకీయ చర్చలు జరుగుతున్నాయి, ఇది దేశ రాజకీయ సమతుల్యతను మార్చే అవకాశం ఉన్నందున చాలా సున్నితమైన అంశంగా మారింది.రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరమైన రెండు మూడొంతుల మెజారిటీని అడ్డదారిలో కూడగట్టుకునేందుకు అమిత్ షాకు సమయం ఇవ్వడానికే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పార్లమెంట్‌ను ప్రొరోగ్ చేయకుండా జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి నాలుగుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని విపక్షాలు మండిపడుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాబోయే కొద్ది రోజుల్లోనే ఢిల్లీ రాజకీయాలు మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

మద్యం మత్తులో పోలీసుల కారు బీభత్సం ట్రాలీని ఢీకొట్టి బాధితులకు బెదిరింపులు


కాసిపేట, నవంబర్ 14: మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో పోలీసు సిబ్బంది ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన ఘటన కలకలం రేపింది. దేవాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు, హోంగార్డు మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపి రహదారి పక్కన నిలిపి ఉంచిన ట్రాలీని ఢీకొట్టినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కారు బలంగా ఢీకొనడంతో ట్రాలీతో పాటు వాహనం కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. కారు ఎయిర్‌బ్యాగులు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాద సమయంలో ట్రాలీలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని కారులో ఉన్న పోలీస్ సిబ్బందిని నిలదీశారు. ట్రాలీకి మరమ్మతులు చేయిస్తామని తొలుత హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తర్వాత నష్టపరిహారం చెల్లించబోమని ట్రాలీ యజమాని చింతల సాగర్‌ను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాధితుడు శుక్రవారం రాత్రి కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డైనట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో కారులో దేవాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు, హోంగార్డు ఉన్నారని బాధితులు పేర్కొంటున్నారు. తొలుత పరిహారం చెల్లిస్తామని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయిన వారు, మరుసటి రోజు మాట మార్చారని ఆరోపిస్తున్నారు. నష్టపరిహారం అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది కావడంతో ప్రమాద సమయంలో కారు నడిపిన అసలు వ్యక్తిని పక్కనపెట్టి, మరొకరిని డ్రైవర్‌గా చూపించే ప్రయత్నం జరుగుతోందనే అనుమానాలను బాధితులు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బందిపైనే మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమయ్యారనే ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇదే వేగంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులను ఢీకొట్టి ఉంటే ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి వాస్తవాలను నిగ్గుతేల్చాలని బాధితుడు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు సిబ్బందిపై విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గిద్దలూరులో మాజీ జవానుకు హనీట్రాప్



ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో ఓ మాజీ సైనికుడు హనీట్రాప్ ఉచ్చులో పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గుర్తుతెలియని ఓ మహిళ లిఫ్ట్ అడిగి, ఆపై వలపు వల విసిరి ఆయనను బ్లాక్‌మెయిల్‌కు గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించి బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదైంది.వివరాల్లోకి వెళితే... గిద్దలూరు పట్టణానికి చెందిన ఓ మాజీ సైనికుడు నవంబర్ 9న తన ద్విచక్రవాహనంపై పీఆర్ కాలనీ నుంచి పట్టణంలోకి బయలుదేరారు. మార్గమధ్యంలో ఓ మహిళ ఆయనను లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కింది. అనంతరం ఆమె ఆయనతో మాటలు కలిపి, ఆయనకు దగ్గరయింది. అనంతరం సన్నిహితంగా ఉంటూ కొన్ని వీడియోలను రికార్డ్ చేసింది. ఆ తర్వాత తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఆ ప్రైవేట్ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానంటూ బాధితుడిని తీవ్రంగా బెదిరించడం మొదలుపెట్టింది.ఆ వ్యవహారం బయటకు పొక్కకుండా ఉండాలంటే తనకు రూ.1.50 లక్షలు ఇవ్వాలని సదరు మహిళ డిమాండ్ చేసింది. ఆమె బెదిరింపులతో తీవ్ర ఆందోళనకు గురైన బాధితుడు, తప్పనిసరి పరిస్థితుల్లో తన ఫోన్‌పే ద్వారా సుమారు రూ.7 వేలు ఆమెకు పంపించారు. అయితే నిందితురాలి వేధింపులు కొనసాగడంతో, తాను హనీట్రాప్‌కు గురయ్యానని గ్రహించిన మాజీ జవాన్ చివరకు గిద్దలూరు పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గిద్దలూరు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితురాలి ఆచూకీని కనిపెట్టేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

విజయవాడ లాడ్జిలో మహిళ మృతదేహం.. యువకుడితో వచ్చి శవమై తేలింది!



విజయవాడ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగుచూసింది. కృష్ణలంక పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఒక లాడ్జిలో మహిళ అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా పడి ఉండటం స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీసింది. మృతురాలిని పైడిశెట్టి ఎర్రమ్మగా పోలీసులు గుర్తించారు.వివరాల్లోకి వెళితే.. ఎర్రమ్మ గత రెండు రోజులుగా కనిపించకుండా పోవడంతో ఆమె భర్త సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె ఆచూకీ కోసం గాలిస్తుండగానే, కృష్ణలంకలోని ఓ లాడ్జి గదిలో ఆమె మృతదేహం లభ్యమైంది. దీంతో ఈ కేసు హత్య కేసుగా మారింది.పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఎర్రమ్మ ఓ యువకుడితో కలిసి లాడ్జికి వచ్చినట్లు తెలిసింది. ఆ గదిలోనే ఆమెను హతమార్చిన అనంతరం, నిందితుడు బయటకు వచ్చి గదికి తాళం వేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. లాడ్జి సిబ్బంది సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోలీసులు అక్కడ లభ్యమైన ఆధారాలను సేకరించడంతో పాటు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని గుర్తించేందుకు లాడ్జి పరిసరాల్లోని సీసీటీవీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు, నిందితుడితో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

శ్రీకాళహస్తి ఆలయంలో స్పై కెమెరా కళ్లజోడు కలకలం.. భక్తుడిని అదుపులోకి తీసుకున్న ఎస్పీఎఫ్



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయంలో స్పై కెమెరా కళ్లజోడు కలకలం రేపింది. ఆలయ నిబంధనలను ఉల్లంఘించి కెమెరా అమర్చిన కళ్లద్దాలతో లోపలికి ప్రవేశించిన ఓ భక్తుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు.మహారాష్ట్రలోని పూణెకు చెందిన అంకేష్ అగర్వాల్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర ఆలయ దర్శనానికి వచ్చారు. మొదట ఆయన ఆలయంలో రూ. 5,000 రుసుము చెల్లించి రాహు-కేతు నివారణ పూజ నిర్వహించారు. ఆ పూజ పూర్తయిన తర్వాత కుటుంబ సమేతంగా ప్రధాన ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి వెళ్లారు. అమ్మవారి నన్నిధిలో దర్శనం చేసుకుంటుండగా, ఆయన కళ్లకు ఉన్న అద్దాలలో రహస్య కెమెరా (స్పై కెమెరా) అమర్చి ఉండటాన్ని అక్కడి అర్చకులు గుర్తించారు.విషయాన్ని గ్రహించిన అర్చకులు వెంటనే ఆలయ విధుల్లో ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) సిబ్బందికి సమాచారం అందించారు. స్పందించిన భద్రతా సిబ్బంది సదరు భక్తుడిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు.శ్రీకాళహస్తి ఆలయ ప్రాంగణంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడం, ముఖ్యంగా గర్భాలయం పరిసరాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేయటంపై కఠిన నిషేధం అమల్లో ఉంది. అలాంటిది తనిఖీలను దాటుకుని స్పై కెమెరా కళ్లజోడుతో ఆలయంలోకి ఎలా రాగలిగారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఆలయ అంతరాలయంలోని సున్నితమైన దృశ్యాలను ఏమైనా రికార్డ్ చేశారా అనే కోణంలో పోలీసులు, ఎస్పీఎఫ్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు

మరో సమరానికి సిద్ధం

విజయవాడ, నవంబరు 14,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి పురపాలక సమరం ప్రారంభమయింది. న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోవడంతో రాష్ట్రంలోని 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగర పంచాయతీలతో కలిపి మొత్తం 23 పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 26న పోలింగ్, నవంబర్ 30న కౌంటింగ్ జరగనున్న ఈ ఎన్నికలు ఇప్పుడు అధికార ఎన్డీయే కూటమికి, విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. ముఖ్యంగా ఈ 4 కార్పొరేషన్ల మేయర్ స్థానాల కేటాయింపులో కూటమి పార్టీలు అనుసరించిన వ్యూహం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది.అధికార కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు ప్రకారం.. ఎన్నికలు జరగనున్న నాలుగు కార్పొరేషన్లలో తెలుగుదేశం పార్టీ కేవలం ఒక్క చోట మాత్రమే మేయర్ పీఠానికి పోటీ చేస్తోంది. రాజధాని ప్రాంతంలోని అత్యంత కీలకమైన మంగళగిరి?తాడేపల్లి కార్పొరేషన్‌ను టీడీపీ తన వద్ద ఉంచుకోగా.. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం , గోదావరి జిల్లాలోని కాకినాడ కార్పొరేషన్లను జనసేన పార్టీకి కేటాయించింది. ఇక చారిత్రాత్మక రాజమహేంద్రవరం మేయర్ స్థానాన్ని బీజేపీకి వదిలేసింది. టీడీపీ కేవలం ఒక్క కార్పొరేషన్‌లోనే నేరుగా బరిలో నిలిచి, మిగిలిన మూడు కీలక నగరాలను మిత్రపక్షాలకు కేటాయించడం కూటమి ఐక్యతకు నిదర్శనమని అధికార వర్గాలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో టీడీపీ కేడర్ సహకారం ఏ మేరకు ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అనంతపురం మేయర్ స్థానాన్ని ఉదాహరణగా చెబుతున్నారు.సరిగ్గా ఇదే అంశం ఇప్పుడు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక సువర్ణావకాశంగా మారిందని భావిస్తున్నారు. ఇటీవల జరిగిన 100 పురపాలక సంస్థల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాక ఒకింత ఆత్మరక్షణలో పడిన వైసీపీ.. ఈ పెండింగ్ 23 సంస్థల ఎన్నికలను తమ సత్తా చాటుకునే వేదికగా మలచుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా జనసేన, బీజేపీ పోటీ చేస్తున్న శ్రీకాకుళం, కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లలో టీడీపీ ఓటు బ్యాంకు బదిలీలో ఏమాత్రం లోటుపాట్లు జరిగినా, లేదా కూటమిలో అసమ్మతి తలెత్తినా దాన్ని పూర్తిగా సొమ్ము చేసుకుని మేయర్ పీఠాలను కైవసం చేసుకోవాలని తాడేపల్లి నాయకత్వం పక్కా వ్యూహాలు రచిస్తోంది. ఒకవేళ ఈ 4 కార్పొరేషన్లలో కనీసం రెండు, మూడు మేయర్ పీఠాలతో పాటు 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో మెరుగైన ఫలితాలను వైసీపీ సాధించగలిగితే.. అది ఆ పార్టీకి భారీ పొలిటికల్ మైలేజ్ ఇవ్వనుంది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది.. వైసీపీ మళ్లీ బలంగా పుంజుకుంటోంది అనే బలమైన రాజకీయ సందేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం జగన్ మోహన్ రెడ్డికి లభిస్తుంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత నిస్తేజంలో ఉన్న పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఈ విజయాలు ఒక బూస్టర్ డోస్ లా పనిచేస్తాయని వైసీపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. అధికార కూటమి కూడా ఈ సమీకరణాలను ముందే పసిగట్టి అప్రమత్తమైంది. టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా అది కూటమి ఉమ్మడి అభ్యర్థిగానే భావించి, మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడతలో 100 స్థానాలలో సాధించిన ఏకపక్ష విజయాలను ఈ 23 స్థానాల్లోనూ పునరావృతం చేసి, వైసీపీకి ఎక్కడా పుంజుకుంటున్నాం అని చెప్పుకునే ఛాన్స్ ఇవ్వకూడదని కూటమి పట్టుదలతో ఉంది

జనసేన నేత పేరు చెప్పి రూ.7 కోట్లకు టోకరా.. మంగళగిరిలో మహిళ అరెస్ట్



జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కల్యాణ శివ శ్రీనివాసరావు పేరు చెప్పి నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.7 కోట్లు వసూలు చేసిన వ్యవహారంలో ధరణి కృష్ణ అనే మహిళను పోలీసులు మంగళగిరిలో అరెస్ట్ చేశారు. ఈ భారీ మోసానికి సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడకు చెందిన ధరణి కృష్ణ గతంలో మంగళగిరిలోని కైరెన్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేసేది. ఆ సమయంలో శివ శ్రీనివాసరావు తనకు స్వయానా బాబాయి అని చెప్పుకుంటూ నిరుద్యోగులను నమ్మించింది. ఆయనకున్న పలుకుబడితో దేవాదాయ, పోలీసు శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఏలూరు జిల్లాలో 16 మంది, తణుకులో 20 మంది నుంచి దాదాపు రూ.7 కోట్లు వసూలు చేసింది. బాధితులు ఇచ్చిన సొమ్ముకు పార్టీ నేతదే పూర్తి పూచీ అని నమ్మబలికింది.ఈ క్రమంలో బాధితులకు అనుమానం రాకుండా ఉండేందుకు శివ శ్రీనివాసరావు ఫొటోతో నకిలీ వాట్సాప్ ప్రొఫైల్స్ సృష్టించి, ఫేక్ ఆడియో కాల్స్ ద్వారా మాట్లాడించేది. అంతేకాకుండా ప్రభుత్వ ముద్రలు, అధికారుల సంతకాలతో కూడిన నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లను తయారు చేసి నిరుద్యోగులకు అందించింది. తాను పనిచేస్తున్న కైరెన్ కన్సల్టెన్సీ, కంపెనీ సీఈవో కోట రుక్మిణి పేర్లను కూడా ధరణి కృష్ణ దుర్వినియోగం చేసింది. నలుగురు బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున రిఫండ్ ఇచ్చినట్లు నకిలీ బిల్లులు, రసీదులు కూడా సృష్టించింది.నవంబర్ 5వ తేదీన తరుణ్ అనే బాధితుడు స్వయంగా శివ శ్రీనివాసరావును కలిసి నిలదీయడంతో ఈ మొత్తం వ్యవహారం బయటపడింది. బాధితుడు చూపించిన నకిలీ పత్రాలు, వాట్సాప్ స్క్రీన్‌షాట్లను పరిశీలించిన శివ శ్రీనివాసరావు వెంటనే కన్సల్టెన్సీ సీఈవోను అప్రమత్తం చేశారు. దీంతో కంపెనీ యాజమాన్యం నవంబర్ 9న ధరణి కృష్ణకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. నిమ్మకాయల పెద్దిరాజు ప్రోద్బలంతోనే తాను మధ్యవర్తిగా ఉండి ఈ పని చేశానని ఆమె లిఖితపూర్వకంగా అంగీకరించడంతో సంస్థ నుంచి ఆమెను తొలగించారు.

నెహ్రూ వేసిన అభివృద్ధి పునాదులే నేడు మహావృక్షాలుగా మారాయి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
-సంగారెడ్డిలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :14(విజన్ ఆంధ్ర)దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ జయంతి సందర్భంగా శనివారం నాడు సంగారెడ్డి ఐబీ జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి నెహ్రూ విశేష కృషి చేశారని, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేశారని పేర్కొన్నారు. నెహ్రూ▪గాంధీ కుటుంబం నాటిన అభివృద్ధి మొక్కలు నేడు మహావృక్షాలుగా మారి ప్రజలకు నీడనిస్తూ ఫలాలను అందిస్తున్నాయని అన్నారు.సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ▪ఇందిరాగాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటు చేసిన ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి కల్పించాయని, సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించారని గుర్తుచేశారు. నెహ్రూగాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలు, త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని జగ్గారెడ్డి అన్నారు.

16న కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16 (సోమవారం)న కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించి, వారి సమస్యలపై ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సహకారంతో సోమవారం కలెక్టరేట్‌లో సాధారణ ప్రజావాణి ప్రాంగణంలోనే పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా పిల్లలు తమ విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలకు సంబంధించి నేరుగా తెలియజేసి వినతిపత్రాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు.

సీఎస్ఈలో గీతం స్కాలర్ కు పీహెచ్.డీ



నంగారెడ్డి బ్యూరో, నవంబర్ :14(విజన్ ఆంధ్ర)హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి హెచ్.వి. రమణారావు డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డీప్ లెర్నింగ్ మోడళ్ల మూల్యాంకనంతో పాటు, ఏకీకృతం చేయడం ద్వారా ప్రోస్టేట్ క్యాన్సర్ గ్రేడింగ్ ను మెరుగుపరచడం'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. రవిశంకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. తన మార్గదర్శనంలో, హిస్టోపాథలాజికల్ చిత్రాలను ఉపయోగించి ప్రోస్టేట్ క్యాన్సర్ ను స్వయంచాలకంగా గుర్తించడం, గ్రేడింగ్ చేయడాన్ని మెరుగుపరచడానికి డాక్టర్ రమణారావు అధునాతన డీప్ లెర్నింగ్ మోడళ్లను అభివృద్ధి చేసినట్లు తెలియజేశారు. ఆయన పరిశోధనలో కన్వల్యూషనల్ న్యూరల్ నెట్ వర్కులు, విజన్ ట్రాన్స్ ఫార్మర్లను ఏకీకృతం చేసి, 98.8 శాతం వర్గీకరణ కచ్చితత్వాన్ని సాధించారని, ఇది కచ్చితమైన, అర్థవంతమైన, సమర్థవంతమైన క్యాన్సర్ నిర్ధారణకు మద్దతు ఇచ్చే గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు.డాక్టర్ రమణారావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి సయ్యద్ అక్బరుద్దీన్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి, ఆయన తన విద్య, పరిశోధన వృత్తిలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దహేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం

ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు



దహేగాం, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మందుల నిల్వలు తదితర అంశాలపై వైద్య సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది కొరత, ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను పరిశీలించి అదనపు నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి కంకణం కట్టుకున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని, రోగుల రాక కూడా పెరిగిందని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపర్తి జయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డా. సందీప్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, నాయకులు రాపర్తి ధనుంజయ్, నారా వనజ, లగ్గమ దామోదర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి వేగం పెంచండి పనులకు డెడ్‌లైన్ విధించండి

గడువులోగా విస్తరణ పనులు పూర్తి చేయాలి కార్మికుల సంఖ్య పెంచి.. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన దేవాదాయ కమిషనర్, కలెక్టర్



రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు మరింత వేగం పెంచాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రతి పనికి నిర్దిష్ట గడువు నిర్ణయించి, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి, నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయ అతిథి గృహంలో శనివారం వీటీఏడీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారులతో కలిసి ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న నిర్మాణాల పురోగతిని సమీక్షించారు.సమావేశం అనంతరం అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, స్థపతులతో కలిసి ఆలయ విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాల నాణ్యత, పనుల వేగం, మిగిలిన పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు అవసరమైన మార్పులు, చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆది శ్రీనివాస్ ఆదేశించారు. పనుల విషయంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్, గణేష్, స్ట్రక్చర్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు.. 31 కేసులు నమోదు



ఆసిఫాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పాఠశాలల పరిసరాల్లో మద్యం, గుట్కా సిగరెట్లు వంటి మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు జరిపాయి. ముఖ్యంగా పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర వ్యాపార సంస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు హానికరమైన పొగాకు ఉత్పత్తులు, మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎక్సైజ్ చట్టం, కోప్టా చట్టం కింద మొత్తం 31 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో 3.24 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యంతో పాటు పెద్ద మొత్తంలో పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. పాఠశాలల సమీపంలో నిషేధిత ఉత్పత్తులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల పరిసరాల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల సమీపంలో మద్యం, గుట్కా సిగరెట్ల అక్రమ విక్రయాలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. విద్యాసంస్థల పరిసరాల్లో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో జిల్లా పోలీస్ అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

కబడ్డీ చాంపియన్ షిప్ విజేత మహబూబ్ నగర్

ఫైనల్ మ్యాచ్ మేధ్చల్ వర్సెస్ మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ (54) విన్నర్, మేధ్చల్ రన్నర్ (39)
గత మూడు రోజులుగా జరిగిన కబడ్డీ పోటీలు
33 జిల్లాల నుంచి 34 జట్లు పోటీపడ్డాయి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : శారీరక దృఢత్వంతో పాటు సమయస్ఫూర్తి నాయకత్వం లక్షణాలు వృద్ధి చెందుతాయని ఏకెఎఫ్ఐ ఉపాధ్యక్షుడు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. గెలిస్తే ఈరోజు ఓడితే మరొక్క అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలోని గౌళీకార్ ఫంక్షన్ హాల్ లో 36వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాలుర కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నేనావత్ పరశురాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహింపబడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా సమప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. కిషన్ నాయక్ తన స్వంత ఒక్క ఎకరం పొలం విరాళం ఇవ్వడం అభినందనీయం అని తెలిపారు. గత సంవత్సరం బాలబాలికల పోటీలు జరిగాయని చెప్పారు. బాలికల కబడ్డీ పోటీలను వేములవాడ కు, బాలుర కబడ్డీ పోటీలను వికారాబాద్ కు కేటాయించారని వివరించారు. తుది పోరులో మహబూబ్ నగర్, మేధ్చల్ పోటీ పడగా మహబూబ్ నగర్ 54 పాయింట్లు, మేధ్చల్ 39 పాయింట్లు సాధించాయన్నారు. మహబూబ్ నగర్ విజేతగా నిలవడం శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులకు, కోచ్ లకు, ఆర్గనైజర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసన సభాపతి గద్దం ప్రసాద్ కుమార్ కు ఆటస్థలం గురించి స్థలం కేటాయించాలని కోరామని అన్నారు. శాసన సభాపతి సానుకూలంగా స్పందించారని సభాముఖంగా అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు కబడ్డీ అంటే ఇష్టముండడంతో వికారాబాద్ లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గరి రత్నారెడ్డి విశ్వనాథం సత్యనారాయణ వహీద్ జగ్గరి వెంకటరెడ్డి నేనావత్ నరేందర్ నాయక్, రమేష్ నాయక్ మల్లేశం పంతులు క్రీడాకారులు, కోచ్ లు, ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఇనార్బిట్ మాల్‌లో అందుబాటులోకి 200 బ్రాండ్లు



హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : విశాఖపట్నంలోని ఇనార్బిట్ మాల్‌లో 200 బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయని నిర్వాహకులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో హెచ్‌అండ్‌ఎం, మార్క్స్ అండ్ స్పెన్సర్, షాపర్స్ స్టాప్, మ్యాక్స్, ఆర్‌అండ్‌బీ, పాంటలూన్స్, ఫరెవర్ న్యూ, లీవైస్, బ్రూక్స్ బ్రదర్స్, చార్ల్స్ టిర్విట్, అర్మానీ ఎక్స్ఛేంజ్, టామీ హిల్‌ఫిగర్, కాల్విన్ క్లైన్, లాకోస్ట్, నైకీ, ఏజియో లక్స్; ఆభరణాల విభాగంలో మలబార్ గోల్డ్, ఇంద్రియ, గృహాలంకరణలో బాన్‌ట్రూ, ఆహార, పానీయాల విభాగంలో స్టార్‌బక్స్, థర్డ్ వేవ్ కాఫీ, వినోద విభాగంలో ఏఏఏ సినిమాస్, హామ్‌లీస్, టైమ్‌జోన్ అందుబాటులో ఉన్నాయని మాల్ తెలిపారు. ఈ మైలురాయితో నగరంలో షాపింగ్, వినోద సదుపాయాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.

108 అంబులెన్సులో ఆకస్మిక తనిఖీ అత్యవసర సేవలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి మేనేజర్ క్రాంతికుమార్



ఆసిఫాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): అత్యవసర సమయాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్సు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 108 మేనేజర్ క్రాంతికుమార్ సూచించారు. ఈ మేరకు శనివారం 108 అంబులెన్సులో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్సులో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, అత్యవసర చికిత్సకు అవసరమైన మందులు, ఇతర వైద్య సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. పరికరాల పనితీరును స్వయంగా తనిఖీ చేసి, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సహాయం అందించడంలో 108 అంబులెన్సుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రమాదాలు, గుండె సంబంధిత సమస్యలు, ప్రసవ సమయాలు, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. అంబులెన్సులో అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వాహనాన్ని నిరంతరం శుభ్రంగా ఉంచడంతో పాటు సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో ఈఎంటీ ఎర్ర అజయ్ కుమార్, అంబులెన్స్ పైలట్ తిరుపతి పాల్గొన్నారు.

దహేగాం మండలంలో 420 మందికి చేయూత పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్



దహేగాం, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం 420 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో నస్రుల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వివిధ వర్గాలకు చేయూత పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు పెన్షన్లు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెన్షన్లు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు నెలనెలా అందే పెన్షన్ వారి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



దీపావళి రోజున అకస్మాత్తుగా మంటలో కాలిపోయిన షాపు నిర్వాహకులకు పరామర్శించిన కల్వకుంట వంశీధర్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలజీవన ఉపాధి కోసం సిద్దిపేట మున్సిపాలిటీ 1 వ వార్డు లింగారెడ్డి పల్లి లో హనుమాన్ గుడి వద్ద బొల్లు శివానికిరాణా కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటుంది అనుకోకుండా ప్రమాదవశాత్తు దీపావళి రోజు రాత్రి అగ్ని ప్రమాదం జరిగి కిరాణా షాపు పూర్తిగా దగ్ధం కావడంతో అందులో గల కిరాణా సామాగ్రి మొత్తం కాలిపోయిందని. సుమారుగా 3 లక్షల విలువ గల కిరాణంలో ఉన్న అన్ని వస్తువులు కాలిపోవడం మూలంగా. మా కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని ఆమెను ప్రభుత్వ పరంగా గాని మాకు ఆర్థిక సాయం అందజేయాలని ఆమె కోరారు. ఆర్థిక నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావులసంఘటన స్థలానికి వెళ్లి సందర్శించి షాపు పునర్నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది.

రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే
పారదర్శకంగా నిర్వహించాలి!
భూముల వివరాలు తెలియజేసి రైతుల సంతకాలు తీసుకోవాలి
రెవెన్యూ, వ్యవసాయ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేయాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర):భూముల రీసర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రతి రైతుకు సంబంధించిన భూమిని వారి సమక్షంలోనే సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సర్వే వివరాలను రైతులకు తెలియజేసి, వారి అంగీకారంతో సంతకాలు తీసుకోవాలని సూచించారు.వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ యంత్రాలు, ఆధునిక డిజిటల్ పరికరాలతో చేపడుతున్న సర్వే తీరును స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామంలో రీసర్వే చేపట్టే విషయాన్ని జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు ముందుగానే రైతులకు తెలియజేయాలని సూచించారు. సర్వే విధానం, భూముల కొలతలు, వివరాల నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులకు తెలియకుండా సర్వే నిర్వహించరాదని, ప్రతి భూమికి సంబంధించిన వివరాలను వారికి వివరించి, వారి సమక్షంలోనే ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, వ్యవసాయ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ రీసర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కనకయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్14(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లాలో కేంద్రంలోని పర్వతగిరి మండలంలో జమాల్ పురం గ్రామానికి చెందిన జిల్లా కనుకయ్య తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలో జాటోత్ శ్రీనివాస నాయక్ శాలువాతో సన్మానించినైనది ఈ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు వారికి రాజ్యాంగ ఫలాలు పొందుతున్నారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మాట్లాడారు ఈ సన్మాన కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ మూడు జాంపం నాయక్ ఆది జాంబవ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మాయ సర్పంచ్ వంగాల రవీందర్ ఆది జాంబవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోట్ల కనకరాజు ముదిరాజ్ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు యాదవ సంఘం నాయకులు జంగా సాంబయ్య జంగలింగమూర్తి ఆది జాంబవ సంక్షేమ అధికార ప్రతినిధి జంగిలి యాకయ్య గౌడ సంఘం నాయకులు బూర శ్యామ్ గౌడ్ ఆది జాంబవ సంక్షేమ సంఘం సభ్యుడు బొట్ల పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రవీంద్ర నాయక్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): జిల్లాలోతెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా. రవీందర్ నాయక్ శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్తో పాటు డిప్యూటీ డీఎంహెచ్ఓలు, జిల్లా కార్యక్రమ అధికారులు పాల్గొన్నారూ. రవీందర్ నాయక్ సంబంధిత అధికారులతో వన్-ఆన్-వన్ సమీక్ష నిర్వహించి జిల్లాలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, పురోగతి, లక్ష్యాల సాధన, క్షేత్రస్థాయి సమస్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్యం , సీజనల్ వ్యాధులు, అసాంక్రమిక వ్యాధులు , చిన్నారుల ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాలు, క్షయ, కుష్ఠ వ్యాధి కార్యక్రమాల అమలు స్థితిగతులను సమీక్షించారు.ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు నిరంతరాయంగా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పర్యవేక్షించాలని, నిర్దేశిత లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేలా చర్యలు తీసుకోవాలని డా. రవీందర్ నాయక్ సూచించారు. అనంతరం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, పి సి పి ఎన్ డి టిచట్టం, ఎం టి పి, చట్టం, సరోగసీ చట్టం అమలుపై ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు మరియు ఇతర వైద్య సంస్థల్లో చట్టపరమైన నిబంధనల ఉల్లంఘనలకు అవకాశం లేకుండా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.చట్టాల ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను తీవ్రంగా పరిగణించి, తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంస్థలను గుర్తించి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, కార్యక్రమ అధికారులు తదితరులు సంబంధిత కార్యక్రమాల అమలు, పురోగతిపై వివరాలను డా. రవీందర్ నాయక్‌కు వివరించారు.

2054 సర్వే నంబర్ భూ వివాదంపై తప్పుడు ప్రచారం
సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదు
మూడు పర్యాయాలు కోర్టు ఆదేశాలు మాకు అనుకూలంగా వచ్చాయి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)సిద్దిపేట పట్టణంలోని 2054 సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మాజీ కౌన్సిలర్ వరాల నరేష్, బాధితుడు రాజిరెడ్డి స్పష్టంచేశారు.వాస్తవాలుతెలుసుకోకుండా తమపై ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలావ్యవహరించడం సరికాదని వారు అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2054 సర్వే నంబర్‌లోని ప్లాట్లకు సంబంధించి మధ్యవర్తులు తమకు వివరాలు తెలియజేసి, సంబంధిత డాక్యుమెంట్లను చూపించారని తెలిపారు. వారు చూపించిన డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే ప్లాట్లు కొనుగోలు చేసినట్లుతెలిపారు.అంతేకాకుండా భూమికి సంబంధించిన చట్టపరమైన అంశాలపై న్యాయ నిపుణుల నుంచి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాతే కొనుగోలు చేపట్టామని స్పష్టం చేశారు.ఈ భూమికి సంబంధించిన వ్యవహారంలో ఇప్పటికే మూడు పర్యాయాలు కోర్టు ఆదేశాలు తాము ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అనుకూలంగా వచ్చాయన్నారు.కోర్టు ఆదేశాలుతమకుఅనుకూలంగా ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. తాము రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నామని, అందులో భాగంగానే ప్లాట్లను కొనుగోలు చేసినట్లు వివరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భూములు, ప్లాట్లు కొనుగోలు చేయడం సాధారణ వ్యాపార లావాదేవీలేనని తెలిపారు. ఇతరుల ప్లాట్లను కబ్జా చేయాల్సిన అవసరం తమకు లేదని, అలాంటి ఉద్దేశం కూడా తమకు లేదని స్పష్టం చేశారు. అయితే కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా తమపై తప్పుడు అభిప్రాయం కలిగించేలావ్యవహరిస్తున్నారని అన్నారు . ఏదైనా అభ్యంతరాలు లేదా భూమికి సంబంధించిన వివాదాలు ఉంటే సంబంధిత ఆధారాలతో చట్టపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అంతేకానీ సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు చేయడంసరికాదన్నారు.ఈ కార్యక్రమంలో వేముల నగేష్ ,గూడూరి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథం లేకుండా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ రంగనాథ్‌కు విజ్ఞప్తి,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కైతలాపూర్‌లో ఉదాసీన్ మఠం సమీపంలో ఉన్న శ్మశానవాటికలో సమాధులను హైడ్రా అధికారులు కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హైడ్రా అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, కనీస మానవతా దృక్పథం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధుల మాదిరిగా పనిచేస్తున్నారని విమర్శించారు. సమాధులను కూల్చివేసే అధికారం హైడ్రా అధికారులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు చేపట్టే ముందు స్థానిక పరిస్థితులను, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఈ ఘటనపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ఉదాసీన్ మఠం ప్రతినిధులను సంప్రదించగా తాత్కాలికంగా మౌలిక సదుపాయాలు కోసం ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు, పార్టీ నాయకులు సంతోష్, యాదయ్య, వీరేశం, శారద, మంజుల, భాగ్యం మరియు కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం పర్వతగిరి మండల అధ్యక్షుడిగా కడవెండి మహేష్ ఎన్నిక



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో జమాల్‌పురం గ్రామానికి చెందిన కడవెండి మహేష్ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) పర్వతగిరి మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్, జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, బీజేపీ మండల అధ్యక్షులు హర్షవత్ వినోద్, జిల్లా కార్యదర్శి ముంజాల రాజ్‌కుమార్ తదితర నాయకుల సహకారంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు కడవెండి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీజేపీ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి యువత పెద్ద ఎత్తున బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో పర్వతగిరి మండలంలో రాజకీయ పరిణామాలు మారనున్నాయని, వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను పార్టీకి చేరువ చేస్తూ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని కడవెండి మహేష్ వెల్లడించారు.

కార్తీక మాసం జాతర ఏర్పాట్లు పరిశీలన భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి
జిల్లా బిజెపి అధ్యక్షుడు యు.రమేష్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : కార్తీక మాసం జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మౌనిక వసతులు కల్పించాలని వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యు రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతగిరి జాతర ఏర్పాట్లను ఈఓతో చర్చించామని అన్నారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి కార్తీక మాస జాతర మహోత్సవాలను పురస్కరించుకుని, స్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలను, క్యూ లైన్లను పరిశీలించిన అనంతరం దేవాలయ కార్యనిర్వహణాధికారితో ప్రత్యేకంగా సమావేశమై భక్తుల వసతులపై చర్చించారు. రాబోవు జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రధానంగా కోనేరు వద్ద దుకాణాల (షాపుల) పరిసరాల్లో తగిన భద్రతా వసతి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే మహిళలు, చిన్న పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లు (టాయిలెట్స్), రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా సరైన విద్యుత్ దీపాల (లైట్ల) ఏర్పాటు దేవాలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య (శుభ్రత) చర్యలు చేపట్టాలని ఈఓను కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ పనులన్నింటినీ తక్షణమే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, కె. శివరాజ్, శ్రీధర్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, సి. రాములు, బంట్వారం భద్రేశ్వర్, ఆర్. మాధవి, శివరాజ్, కందనెల్లి శివకుమార్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

పర్వతగిరి మండలంలో నేడు మంత్రి సీతక్క పర్యటన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్14(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలం, చింతనెక్కొండ గ్రామంలో ఆదివారం (నవంబర్ 15) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొననున్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సభా ప్రాంగణం, ఇతర ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పీఏసీఎస్ చైర్మన్ల పిన్నింటి అనిల్ రావు, అత్తి కుమారస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీవో శేషాంజన్ తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సభా ప్రాంగణం సహా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు గాడుదుల రమేష్, కిషన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మట్టపల్లి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

.నిలిపి ఉంచిన ఆటోలో మృతదేహం.. హైదరాబాద్ ఎస్సార్ నగర్‌లో కలకలం

హైదరాబాద్‌లోని ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఒక భయానక ఘటన వెలుగుచూసింది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఓ ఆటోలో గుర్తుతెలియని వ్యక్తి విగతజీవిగా కనిపించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సార్ నగర్‌లోని ఐపీఎస్ క్వార్టర్స్ లేన్‌లో పార్క్ చేసి ఉన్న ఒక ఆటోలో ఓ వ్యక్తి అచేతనంగా పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న ఎస్సార్ నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.మృతుడి వద్ద లభించిన ఓటర్ ఐడీ కార్డు ఆధారంగా అతడిని 35 ఏళ్ల ఉడుత శంకర్ గౌడ్‌గా గుర్తించారు. ఘటనా స్థలంలో పోలీసులు ప్రాథమిక పరిశీలన జరపగా, మృతుడి శరీరంపై ఎలాంటి బాహ్య గాయాలు కనిపించలేదని స్పష్టం చేశారు.అయితే, అతడి మృతికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అతడు ఆటోలో ఎందుకు ఉన్నాడు, అసలు ఏం జరిగిందనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎస్సార్ నగర్ పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు.

జేత్వన్ బుద్ధ విహార్ లో నెహ్రూ, రాంజీల జయంతి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 14:(విజన్ ఆంధ్ర) వాంకిడి మండల కేంద్రంలోని జేత్వన్ బుద్ధ విహార్ లో శనివారం భారత దేశ మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ, అంబెడ్కర్ తండ్రి సుబెదార్ రాంజీ సక్పాల్ ల జయంతి లను ఘనంగా నిర్వహించారు.నాయకుల చిత్రపటాలకు పుల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా ఇంఛార్జి అధ్యక్షులు విజయ్ ఉప్రేలు మాట్లాడుతూ సమాజానికి దిశ నిర్దేశం చేసిన నాయకులను స్మరించుకోవడం, వారు ప్రజలకు చేసిన సేవలను,ప్రజల కోసం చేసిన పోరాటాలను తెలియడం వల్ల భావితరాలకు వారి త్యాగాలు గుర్తుండి పోతాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, బౌద్ధ జమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, రాజేశ్వర్,బుద్ధ ఉపాసకులు పాండుజీ జాడే,రమేష్ దొంగ్రే, అంబెడ్కర్ సంఘం నాయకులు రాకేష్ దుర్గే,జాడే మారుతి,భీమ్ రావు,సమతా సైనిక్ దళ్ మార్షల్స్ దుర్గం మనోజ్,సంతోష్, బుద్దాజి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కర్జపల్లిలో అక్రమ మద్యం విక్రయం.. ఇద్దరి అరెస్ట్ లైసెన్స్ లేకుండా మద్యం విక్రయిస్తే కలిన చర్యలు తప్పవు: పోలీసుల హెచ్చరిక



సిర్పూర్ (టీ) నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) సిర్పూర్ (టి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం కర్జపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కర్జపల్లి గ్రామానికి చెందిన కిరాణా దుకాణాల యజమానులు దుర్గం నవీన్ (28), తండ్రి పోచం, అవుల రమేష్ (29), తండ్రి నర్సయ్య పట్టుబడ్డారు. వీరిద్దరూ తమ కిరాణా దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో శనివారం వారిని అదుపులోకి తీసుకుని అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల పేరుతో బెల్ట్ షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల గ్రామాల్లో సామాజిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిస కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసినా, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ మద్యం విక్రయాల నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు హెచ్చరించారు.

మెగాస్టార్ చిరంజీవిని కలిసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవితో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. దేహ్యాస్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం చేపడుతున్న ప్రచారంలో భాగంగా నగరంలో నిర్వహించనున్న 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' కార్యక్రమానికి రావాల్సిందిగా చిరంజీవిని ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు భేటీ వివరాలను కిషన్ రెడ్డి తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు.మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా యువతను కాపాడుకునేందుకు, హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, యావత్ భారతదేశాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. నవంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ నగరంలో 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' పేరుతో ఈ భారీ వాక్‌థాన్ జరగనుంది.మాదకద్రవ్యాల వ్యసనానికి వ్యతిరేకంగా సాగుతున్న ఈ పోరాటంలో హైదరాబాద్ ప్రజలను, ముఖ్యంగా యువతను చైతన్యపరచడానికి చిరంజీవి తమతో కలిసి రానున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో చిరంజీవికి ఉన్న విశేష ఆదరణ ద్వారా యువతలో విస్తృత అవగాహన తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రగ్స్ లేని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలందరూ ఈ ఉద్యమంలో ఐక్యంగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

నాడు రాహుల్ ఇచ్చిన మాట నేడు తెలంగాణలో చరిత్ర!

గాంధీ కుటుంబం అంటేనే మాట నిలబెట్టుకునే కుటుంబం!

సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. నాటి నుంచి నేటి వరకు దేశ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో గాంధీ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు ఆ కుటుంబం ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. ఆ త్యాగాల వారసుడిగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చడం తమ బాధ్యతగా భావించామని చెప్పారు.గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం భారత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక గిగ్ వర్కర్ల చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాహుల్ గాంధీ మాట ఇస్తే సువర్ణాక్షరాలతో లిఖించినట్లేనని, రాహుల్ గాంధీ మాట మాకు ఆదేశమని స్పష్టం చేశారు.

4000 కిలోమీటర్ల పాదయాత్ర - దేశం గుండె చప్పుడు విన్న నాయకుడు!

2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మండుటెండలు, మంచుకొండలను లెక్కచేయకుండా గ్రామాలు, గూడేలు, తండాలు, మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారని గుర్తు చేశారు. ఈ యాత్రలో కేవలం రాజకీయ అంశాలకే పరిమితం కాకుండా పేదలు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని చెప్పారు. వారి కష్టాలను వింటూ, వారి హక్కుల కోసం గొంతుకగా నిలిచారని వివరించారు.

భారత్ జోడో యాత్రలో భాగంగా ఆనాడు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించారని సీఎం చెప్పారు. రోజంతా కష్టపడుతున్నప్పటికీ వారికి సరైన ఆదాయ భద్రత లేదని, ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలకు అండగా నిలిచే వ్యవస్థ లేదని, తమ హక్కులకు చట్టబద్ధమైన గుర్తింపు కావాలని కోరారని తెలిపారు. ఎండలో, వానలో, చలిలో రోడ్లపై తిరుగుతూ డెలివరీ చేస్తున్నా తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిగ్ వర్కర్ల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని స్పష్టం చేశారు.

గిగ్ వర్కర్లకు ఏమేం లభిస్తాయి? - ఒకసారి చూడండి!

గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.5 లక్షల జీవిత బీమా: ప్రతి గిగ్ వర్కర్‌కు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించామని చెప్పారు. ప్రమాదం జరిగి కార్మికుడు మరణిస్తే అతని కుటుంబం రోడ్డున పడకుండా ఈ బీమా అండగా ఉంటుందని వివరించారు.

రూ.10 లక్షల ఆరోగ్య బీమాలి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. అనారోగ్యం వస్తే కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని చెప్పారు.

ప్రత్యేక బోర్డు: గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కార్డులు, ప్రత్యేక గుర్తింపు నంబర్లు అందించే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటివరకు అసంఘటిత రంగంలో పనిచేస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులకు ఈ చట్టం ద్వారా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

1 శాతం వాటా: ప్రతి డెలివరి, ప్రతి రవాణాకు సంబంధించిన 1 శాతం మీ గిగ్ వర్కర్ల ఖాతాలో చేరుతుందని రాహుల్ గాంధీ వివరించారు. ఆ డబ్బు గిగ్ వర్కర్ల బోర్డుకు చేరుతుందని, అక్కడి నుంచి మీ ఖాతాకు చేరుతుందని చెప్పారు.

రెస్ట్ హౌస్ లు: తెలంగాణలో నగరాల్లో ఎండల్లో మీరు మోటార్ సైకిళ్లపై వెళుతుంటారని, మీకు విశ్రాంతి కోసం రెస్ట్ హౌజ్‌లు లేవని గుర్తించామని, ఇప్పుడు హైదరాబాద్‌లో, తెలంగాణలోని ఇతర నగరాల్లో తెలంగాణ ప్రభుత్వం రెస్ట్ హౌజ్‌లు నిర్మించిందని తెలిపారు.

పింఛను, ఇతర సౌకర్యాలు: గిగ్ వర్కర్లకు పింఛను, ఇతర సౌకర్యాలు అందుతాయని, వారి పిల్లల చదువుకు, ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

వారి హక్కులు, సంక్షేమం, ఆదాయ భద్రతకు అవసరమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నిఖిల్ డే తదితరులకు కృతజ్ఞతలు!

ఈ చట్టం రూపకల్పన, అమలు ప్రక్రియలో నిఖిల్ డే తదితరులు ఎంతో సహకారం అందించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా వారు అందించిన సహకారం అభినందనీయమన్నారు. గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాహుల్ గాంధీ స్పీచ్ – మీ బాధ, నొప్పి నాకు తెలుసు!

ఆ తర్వాత మాట్లాడిన రాహుల్ గాంధీ, "మీరు ఎలా ఉన్నారు?" అంటూ గిగ్ వర్కర్లను ఆప్యాయంగా పలకరించారు. గిగ్ వర్కర్ల బాధ, నొప్పి తనకు తెలుసని అన్నారు. గిగ్ వర్కర్ల కష్టం గుర్తించే నేను, మా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తామని నాడు హామీ ఇచ్చాం, మేం ఆ వాగ్దానాన్ని నెరవేర్చాం అని గర్వంగా చెప్పారు.

గిగ్ వర్కర్లకు సంబంధించిన డేటా ఇప్పటి వరకు భారత దేశంలో లేదని, డెలివరీకి ఎంత సమయం పడుతుంది, ఎంత ఇస్తారనే సమాచారం కూడా లేదని అన్నారు. కష్టం మీది కానీ మీ సమాచారం మీ దగ్గర లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మీ కోసం పని చేస్తోందని, ప్రతి డెలివరీపై మీకు వచ్చే దానిని మీకు తెలియజేస్తోందని అన్నారు.

రెండు ఆలోచన విధానాలు - తేల్చుకోండి!

దేశంలో రెండు ఆలోచన విధానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. 1. ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానం – అది కట్టు బానిసత్వాన్ని కోరుతుంది. 24 గంటలు పని చేయాలి. శ్రమను దోచుకునేవి. మీ శ్రమను అదానీకి, అంబానీకి దోచిపెట్టేవి. 2. గిగ్ వర్కర్ దేశానికి పునాది, దేశ భాగస్వామి అని కాంగ్రెస్ ఆలోచన విధానం. గిగ్ వర్కర్‌కు రక్షణ కల్పించాలనేది కాంగ్రెస్ ఆలోచన.

మీకు ప్రతి డెలివరిలో వాటా రావాలని, మీకు రెస్ట్ దొరకాలని కాంగ్రెస్ భావిస్తోందని, నరేంద్ర మోదీ ఆలోచన విధానం మీకు ఏం దక్కవద్దంటోందని ఘాటుగా విమర్శించారు.

భయపడవద్దు, మేం అండగా ఉంటాం!

రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, మీ పిల్లలకు చదువు, మీ ఆరోగ్యానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మీరు భయపడవద్దు.. మీకు మేం అండగా ఉంటాం అని చెప్పి, జై హింద్.. జై తెలంగాణ అంటూ ముగించారు.

గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రభుత్వం.. ఇకపై కూడా వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గిగ్ వర్కర్ల తరఫున రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభ అనంతరం గిగ్ వర్కర్లు "రాహుల్ గాంధీ మా కోసం నిజంగా పని చేశారు, మా జీవితాల్లో భద్రత వచ్చింది" అని సంతోషం వ్యక్తం చేశారు.

క్యూబాలో ఆకలి కేకలు

ద్వీప దేశం ఆర్థికవ్యవస్థపై అమెరికా ఇంధన ఆంక్షల ప్రభావం హవానా

కరీబియన్ సముద్రంలోని ద్వీప సమూహ దేశం క్యూబాలో అధికారంలో ఉన్న సామ్యవాద వ్యవస్థ గత కొన్ని దశాబ్దాలుగా దేశ ప్రజలకు ఉచిత విద్య, ఆరోగ్య సంరక్షణ, రాయితీతో కూడిన ఆహారం, అత్యధికులకు ప్రభుత్వరంగ ఉపాధి అందిస్తూ వచ్చింది. బియ్యం, బీన్స్, పాలపొడి, చికెన్, వంటనూనె, గుడ్ల వంటి ఆహార దిగుమతులపై గతంలో ఏటా 2 బిలియన్ డాలర్లకు (రూ.18,855 కోట్లు) పైగా ఖర్చు చేసేది. దాదాపుగా 99 శాతం అక్షరాస్యత ఉన్న ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఓ మోస్తరుగా ఉన్నా, కనీస అవసరాలకు ఇబ్బంది పడేవారు కాదు. ఇప్పుడు అదంతా గత చరిత్ర. సుమారు కోటీ 10 లక్షల జనాభా గల నేటి క్యూబాను సుదీర్ఘకాలంగా ఆర్థికసంక్షోభం పీడిస్తోంది. అమెరికా ఇంధన ఆంక్షలు, పెరిగిన ద్రవ్యోల్బణం, తరుగుతున్న ప్రభుత్వ వనరులు క్యూబన్ల జీవితాలను తలకిందులు చేస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా ఇంధన ఆంక్షలు ఈ ద్వీప జనజీవనాన్ని దారుణంగా దెబ్బతీశాయి. ఒకప్పుడు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పర్యాటకరంగం తీవ్రంగా క్షీణించింది. రాజధాని నగరం హవానాలో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆహార పంపిణీ కేంద్రం వద్ద వందలాదిగా జనం బారులు తీరుతున్నారు. ఉదయాన్నే ఏడింటికి తలుపులు తెరిచే ఈ కేంద్రంలో పంపిణీ చేసే ఆహారం కోసం కొంతమంది ప్లాస్టిక్ బొచ్చెలతో రాత్రే అక్కడికి చేరుకొని రోడ్డు మీద పడుకొంటున్నారు. "మేము చాలా గడ్డు రోజులు గడుపుతున్నాం" అని ఈ కేంద్రానికి వచ్చిన రిటైర్డ్ సెక్యూరిటీ గార్డు ఫెర్నాండో ఫెర్నాండెజ్ (71) తెలిపారు. "వీరు పంపిణీ చేసే ఆహారంతో నా బిడ్డలకు కనీసం ఒక్కపూటైనా కడుపు నిండుతుంది" అని అయిదుగురు పిల్లల తల్లి మర్లీస్ పాన్స్ (34) చెప్పారు. క్యూబాలో అక్కడక్కడా స్వచ్ఛంద సంస్థలు నడుపుతున్న ఇటువంటి సామాజిక వంటశాలలే అభద్రతా భావంతో ఉన్న స్థానికులకు జీవనాధారంగా మారాయి. పలు ధార్మిక సంఘాలు, అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్య సమితి ఈ కేంద్రాల ద్వారా ప్రజల ఆకలిని తీరుస్తున్నాయి. ఈ కిచెన్లలో పెద్ద సైజు కడాయిలు పెట్టి అన్నం, గుడ్లు, పాస్తా.. అప్పుడప్పుడు కొద్దిపాటిగా చికెన్ వండుతున్నారు. బాటిళ్లలో చాక్లెట్ పాలను నింపుతున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రపంచమంతా ఏకం కావాలి

ప్రయత్నాలు జరిగాయని, అయినా తాము వెనక్కి తగ్గలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారు మనల్ని గమనిస్తున్నారని నేను నమ్ముతున్నానని అన్నారు. వీసాలు రద్దు చేసినా ఆలోచనలను ఆపలేరని, భావాలను అడ్డుకోలేరని గట్టిగా చెప్పారు. మమ్మల్ని ఆపగలమని వారు భావిస్తున్నారు. కానీ అది వారి భ్రమ మాత్రమే అని వ్యాఖ్యానించారు.

నెహ్రూ జయంతి - ఎంతో ప్రత్యేకమైన రోజు

భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని జరుపుకుంటున్న ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనదని రేవంత్ పేర్కొన్నారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావడానికి నెహ్రూ దార్శనికత ఎంతో దోహదపడిందని కొనియాడారు.

నెహ్రూ చూపిన మార్గంలోనే నేడు భారతదేశం నడవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. చిన్నారుల దినోత్సవం రోజున జరుగుతున్న ఈ సమ్మిట్, భవిష్యత్ తరాలకు మంచి ప్రజాస్వామ్యాన్ని అందించాలనే సంకల్పాన్ని తెలియజేస్తోందని అన్నారు.

రెండు శక్తుల మధ్య పోరాటం - ప్రజాస్వామ్యం ఎం నియంతృత్వం

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం రెండు శక్తుల మధ్య పోరాటం జరుగుతోందని రేవంత్ స్పష్టం చేశారు. ఒక శక్తి ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటుంటే, మరో శక్తి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. ఆ రెండు శక్తుల మధ్య తేడాను ఆయన ఒక్కొక్కటిగా వివరించారు. మేము రాజ్యాంగం, చట్టబద్ధ పాలనకు కట్టుబడి ఉన్నాం. కానీ వారు రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, నియంతృత్వాన్ని రుద్దాలని చూస్తున్నారు. ప్రతి పౌరుడికీ ఓటు హక్కు ఉండాలని మేము కోరుకుంటున్నాం. కానీ వారు తమకు నచ్చిన కొన్ని వర్గాలకే ఓటు హక్కు కల్పించాలని చూస్తున్నారు. మేము పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటున్నాం. కానీ వారు పర్యావరణాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు. ముఖ్యంగా పేదలు, మహిళలు, మైనారిటీలు, రైతులతో సహా ప్రతి ఒక్కరినీ రక్షించాలని మేము కోరుకుంటున్నాం. కానీ వారు తమ సంపన్న మిత్రులను మాత్రమే కాపాడుకోవాలని చూస్తున్నారు. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని మేము కోరుకుంటున్నాం. కానీ వారు కొద్దిమంది చేతుల్లోనే అధికారాన్ని కేంద్రీకరించాలని చూస్తున్నారు. మేము చర్చలు, సంప్రదింపులను కోరుకుంటున్నాం. కానీ వారు ఒకే వ్యక్తి నుంచి ఆదేశాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ మాటలు వింటున్న ప్రతినిధులు ఆలోచనలో పడ్డారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇదే పరిస్థితి ఉందని వారు అంగీకరించారు.

"ఏ శక్తీ మమ్మల్ని ఆపలేదు!"

మమ్మల్ని ఆపగలమని వారు భావిస్తున్నారు. కానీ అది వారి భ్రమ మాత్రమే. మేము ఒక గొప్ప లక్ష్యం కోసం పోరాడుతున్నంత కాలం ప్రపంచంలోని ఏ శక్తీ మమ్మల్ని ఆపలేదని రేవంత్ రెడ్డి గర్జించారు. ఆయన మాటలకు సమ్మిట్ ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. ప్రపంచీకరణ, కోవిడ్ తర్వాత అన్ని దేశాలు దాదాపు ఒకే రకమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రాథమిక హక్కులపై దాడులు, విద్య, ఉపాధి, వైద్య సేవలు, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు అన్ని దేశాల్లోనూ ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలోని చాలా దేశాల ప్రజల కలలు, ఆకాంక్షలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని, లక్షలాది మంది ప్రజలు తమ ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని, వారి సమస్యలను వినాలని, వారి కలలను సాకారం చేయాలని మనపై ఆశలు పెట్టుకున్నారని అన్నారు. మనపై ఎంతో గొప్ప బాధ్యత ఉందని, మనమందరం కలిసికట్టుగా పోరాడితే విజయం సాధిస్తామని పిలుపునిచ్చారు.

రాహుల్‌గాంధీ నాయకత్వంలో పోరాటం

మన నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ దేశంలో ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్నారని రేవంత్ అన్నారు. ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడం కోసం ఆయన పోరాడుతున్నారని, దళితులు, మైనారిటీలు, ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడం కోసం ఆయన పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో మనమందరం రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని, ఆయన నాయకత్వంలో మనం ఈ మార్పును తీసుకువస్తామని అన్నారు. ప్రభుత్వం సంపన్నుల కోసం పనిచేయడం మానుకోవాలని, ప్రభుత్వాలు సామాన్య ప్రజల కోసం పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మనమందరం ఒకే రకమైన సమస్యలను ఎదుర్కొంటున్నామని, అందరం కలిసి పోరాడుదామని, రాహుల్ గారి నాయకత్వంలో ఈ ఆలోచనలతో మన దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. 70 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్తే, మనం కోరుకుంటున్న మార్పును తీసుకురాగలమని, ఈ గొప్ప లక్ష్యం కోసం మనమందరం చేతులు కలిపి పోరాడుదామని రేవంత్ తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత కూడా చాలా సేపు చప్పట్లు మోగుతూనే ఉన్నాయి.

దహేగాం మండలంలో 420 మందికి చేయూత పెన్షన్లు

పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్



దహేగాం, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం 420 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో నస్రుల్లా అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వివిధ వర్గాలకు చేయూత పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు పెన్షన్లు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెన్షన్లు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు నెలనెలా అందే పెన్షన్ వారి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ లో భూకంపం!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఊహించని భారీ మార్పు! కాంగ్రెస్ అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ గా కొనసాగుతున్న సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ ను ఆ పదవి నుంచి తప్పించింది. ఆమె స్థానంలో యువ నేత, రాహుల్ గాంధీకి అత్యంత నమ్మకస్తుడైన బి.ఎం. సందీప్ ను తెలంగాణ నూతన ఇన్‌ఛార్జ్ గా నియమిస్తూ శనివారం సాయంత్రం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సంయుక్తంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి.



ఈ ప్రకటన వెలువడగానే తెలంగాణ కాంగ్రెస్ లో పెద్ద చర్చ మొదలైంది. అసలు తెర వెనుక ఏం జరిగింది? అనే ప్రశ్నలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన మీనాక్షి!

గత కొన్ని నెలలుగా మీనాక్షి నటరాజన్ తెలంగాణకు రావడం లేదు. హైదరాబాద్ లో జరిగే కీలక సమావేశాలకు, పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. పీసీసీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆమెను కలవాలని ప్రయత్నించినా కుదరడం లేదు. ఆమె ఎక్కడ ఉన్నారు? అనే ప్రశ్నకు పార్టీలో సరైన సమాధానం లేదు.

ఇన్ని రోజులు మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లారని పార్టీ వర్గాలు కవరింగ్ చేస్తూ వచ్చాయి. ఇప్పుడు అదే విషయాన్ని అధిష్ఠానం అధికారికంగా చెబుతోంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆమె విదేశాల్లో ఉన్నందున, తెలంగాణ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించలేకపోతున్నారని, అందుకే ఆమెను ఆ బాధ్యతల నుంచి తప్పించి, కొత్త ఇన్‌ఛార్జ్ ను నియమించినట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి.

ఆమె చదువు పూర్తయ్యే వరకు తెలంగాణ వ్యవహారాలు ఆగకూడదనే ఉద్దేశంతోనే ఈ మార్పు చేశామని అధిష్ఠానం చెబుతోంది. మీనాక్షి నటరాజన్ పార్టీకి చేసిన సేవలను అధిష్ఠానం ప్రత్యేకంగా అభినందించింది. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపడతారని, పార్టీలో ఆమెకు సముచిత స్థానం ఉంటుందని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

మీనాక్షి నటరాజన్ - ఒక సంచలన నేత!

మీనాక్షి నటరాజన్ అంటే కాంగ్రెస్ లో ఒక ప్రత్యేకమైన పేరు. మధ్యప్రదేశ్ కు చెందిన ఆమె, రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితురాలు. యూత్ కాంగ్రెస్ నుంచి రాజకీయ జీవితం ప్రారంభించి, మందసౌర్ నుంచి లోక్ సభ సభ్యురాలిగా గెలిచారు. రాహుల్ గాంధీ టీమ్ లో కీలక సభ్యురాలిగా, ఏఐసీసీ కార్యదర్శిగా, వివిధ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ గా పనిచేశారు. ఆమె మాట అంటే రాహుల్ గాంధీ దగ్గర చాలా విలువ ఉండేది.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ గా ఆమెను నియమించడం చాలా కీలకమైన నిర్ణయంగా భావించారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం, సంస్థాగత ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె కీలక పాత్ర పోషించారు.

ఆమె హయాంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కమిటీల ఏర్పాటు, జిల్లా అధ్యక్షుల నియామకం, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాల్లో ఆమె చురుకుగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. కానీ గత కొన్ని నెలలుగా ఆమె తెలంగాణకు రాకపోవడంతో పార్టీలో అసంతృప్తి పెరిగింది. పార్టీ నేతలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడ్డారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే అధిష్ఠానం మార్పుకు సిద్ధమైందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బి.ఎం. సందీప్ - రాహుల్ గాంధీ నమ్మిన బంటు!

తెలంగాణ నూతన ఇన్‌ఛార్జ్ గా నియమితులైన బి.ఎం. సందీప్ కర్ణాటకకు చెందిన యువ కాంగ్రెస్ నేత. రాహుల్ గాంధీకి అత్యంత నమ్మకస్తుడు, సన్నిహితుడు. కర్ణాటకలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐలో కీలక పదవులు నిర్వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెబుతారు. ఏఐసీసీ కార్యదర్శిగా, వివిధ రాష్ట్రాల సహ ఇన్‌ఛార్జ్ గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. సందీప్ చాలా సౌమ్యుడు, అందరితో కలుపుగోలుగా ఉంటారని, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకమై పనిచేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యువతలో మంచి పట్టు ఉన్న నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. తెలంగాణలో యువత, విద్యార్థి, మహిళా విభాగాలను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని అధిష్ఠానం భావిస్తోంది. కర్ణాటకలో డీకే శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సమన్వయం చేయడంలో కూడా సందీప్ పాత్ర ఉందని చెబుతారు.

తెలంగాణలో ఇక సందీప్ మార్క్ పాలన!

బి.ఎం. సందీప్ నియామకంతో తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త ఉత్సాహం



నెలకొంది. త్వరలోనే ఆయన హైదరాబాద్ కు వచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలతో వరుస సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ సంస్థాగత నిర్మాణం, పెండింగ్ లో ఉన్న నియామకాలు, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, ప్రభుత్వ పథకాల ప్రచారం, ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం, పార్టీలో గ్రూపులను ఏకం చేయడం వంటి అంశాలపై ఆయన దృష్టి పెట్టనున్నారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడమే లక్ష్యంగా సందీప్ పనిచేయనున్నట్లు తెలుస్తోంది.

గాంధీ భవన్ లో హర్షాతిరేకాలు!


బి.ఎం. సందీప్ నియామకాన్ని తెలంగాణ కాంగ్రెస్ నేతలు స్వాగతిస్తున్నారు. సందీప్ యువ నేత, చురుకైన నేత, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బ

బాలల దినోత్సవం సందర్భంగా చా చా నెహ్రూ కు నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతగానో కష్టపడి, స్వాతంత్ర్యానంతరం దేశ మొట్టమొదటి ప్రధానిగా పనిచేసిన మహనీయులు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారి సేవలను భారత జాతి ఎన్నడూ మరిచిపోలేదని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నవంబర్ 14న నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, నేడు జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల చాచా నెహ్రూ విగ్రహానికి మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని భారతదేశమంతటా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. "నేటి బాలలే రేపటి పౌరులు" అని గుర్తు చేసేదే బాలల దినోత్సవమని, పెద్దలు పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం బాలల అభివృద్ధికి, విద్యార్థులకు అన్ని అవకాశాలు కల్పిస్తూ గురుకులాలు ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. మనమంతా నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకై పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ రాజ్ కిరణ్, అసిస్టెంట్ మార్కెట్ సూపర్‌వైజర్ స్వామి, ఎల్‌డీసీ అవినాష్, జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ హసన్, హరీష్, మోసిన్, అల్లూరి భూమారెడ్డి, మనోజ్, ప్రఫుల్, నాగన్న, శివరెడ్డి, విశాల్, త్రిషల్, గణేష్, దినేష్, రవి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల శంకర్,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)అదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ముఖ్యంగా విద్యార్థులు చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తకాలు మనకు విజ్ఞానాన్ని అందించడంతో పాటు ఆలోచనా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, ప్రముఖుల జీవిత చరిత్రలు వంటి పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సమాజంపై అవగాహన, క్రమశిక్షణ, మంచి ఆలోచనా విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య , మున్సిపల్ కౌన్సిలర్లు. కార్యదర్శులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందం తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన ఫారం-ఎఫ్ రికార్డులు, ఆడిట్ వివరాలు, స్కానింగ్ యంత్రాలు మరియు ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షల ద్వారా లేదా ఇతర గర్భధారణకు సంబంధించిన వైద్య పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు లింగాన్ని (ఆడ లేదా మగ) నిర్ధారించడం, తెలియజేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీపీఎన్‌డీటీ చట్టం-1994 నిబంధనలను ఉల్లంఘించి లింగ నిర్ధారణ చేసినా, లింగ వివరాలను వెల్లడించినా, తెలుసుకున్నా లేదా ఈ చర్యలకు సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధించే అవకాశం ఉందని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఫారం-ఎఫ్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జలిత, మనోహర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా అంకోలి గ్రామంలో శ్రీ శబరి మాత ఆలయ ప్రారంభోత్సవ కార్యమాంలో కంది శ్రీనివాస రెడ్డి దంపతులు..



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలో శ్రీ శబరి మాత ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కంది శ్రీనివాస రెడ్డి, వారి సతీమణి కంది మౌన శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పుళ్ల మధ్య పూలమాలలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్ చేసి శ్రీ శబరి మాత ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రారంభోత్సవం అనంతరం గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై. పాఠాలు బోధించిన వేళ


గీతాంజలిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ఆంధ్ర): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోస్థానిక గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో స్వయం పాలన, బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నృత్యాలు, గేయాలు, ప్రసంగాలతో అలరించారు. స్వయం పాలనలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. క్రీడలు, యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కోన కంచి రామకృష్ణ, గంధం దేవేందర్, శ్రీరామ్ కిరణ్ కుమార్, మమత, ప్రిన్సిపాళ్లు నరసింహారావు, శ్రీలక్ష్మి, ప్రియాంక సర్కార్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారతదేశ ఆధునిక నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

గండ్రత్ సుజాత, ఏ ఎం సి చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారతరత్న, భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత ,అదిలాబాద్ మార్కెట్ చైర్మన్బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డీసీసీ సాజిద్ ఖాన్ ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ లోని విజయ డైరీ పక్కన ఉన్న విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌ను సందర్శించి, అక్కడి చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా గండ్రత్ సుజాత, ఏ ఎం సి చైర్మన్ బోరంచు లు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు కేవలం స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన దార్శనిక నాయకుడని కొనియాడారు. ఎన్నో సవాళ్లతో స్వాతంత్ర్యం పొందిన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన పటిష్టమైన పునాదులు వేశారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి శ్రీకారం చుట్టి, 1950లో ప్రణాళికా సంఘం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగం, విద్యుత్, ఉక్కు, భారీ పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దేశ ఆర్థిక స్వావలంబనకు కృషి చేశారని వివరించారు. అదేవిధంగా ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వైద్య పరిశోధన రంగాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిచ్చారని, ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక విద్యా, వైద్య సంస్థల ఏర్పాటుకు ఆయన నాయకత్వంలోని ప్రభుత్వం ప్రోత్సాహం అందించిందని తెలిపారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశం స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పరిశోధనా సంస్థలు, జాతీయ ప్రయోగశాలల అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, లౌకికవాదం, సామాజిక సమానత్వం, మహిళల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి నెహ్రూ గారు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి ఆధునిక భారతదేశ అభివృద్ధిలో ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవని అన్నారు. ముఖ్యంగా పిల్లలే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన నెహ్రూ గారికి చిన్నారులంటే ఎంతో ప్రేమ అని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించినప్పుడే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లోని చిన్నారులతో బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రేమ, ప్రోత్సాహం, విద్య అందించి వారి భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని గండ్రత్ సుజాత, ఏ ఎం సి చైర్మన్ బోరంచు లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ , జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార. జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ మీర్జా ఇమ్రాన్ బేగ్,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి,మావాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ ,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ లు అక్తర్ అలీ, మందకిని ,అత్‌బఖ జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, సేవాదళ్ ఆఫ్సర్,పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వార్డ్ ప్రెసిడెంట్ లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

రబిసీజన్ ప్రణాళికలో భూసేకరణ పక్రియ పక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 13 నవంబర్ (విజన్ ఆంధ్ర): రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండిఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..... రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సాగునీటి సదుపాయాలు కల్పించేందుకు సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలనిసూచించారు.ప్రభుత్వ పాఠశాలలలోవిద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, సగటున రాష్ట్రస్థాయిలో విద్యార్థుల హాజరు 73.74 శాతం ఉండగా, జిల్లా స్థాయిలో 72.21 శాతంగా ఉందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్ర స్థాయిలో 87.06 శాతం, జిల్లా స్థాయిలో 88.05 శాతంగా నమోదు అయిందని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని పెంచాలని, మరిన్ని పాఠశాలలు, విద్యార్థులను వాటిలో భాగస్వాములను చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల విద్యాసంస్థలు, ఇతర విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం క్రింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 11 వేల 520 సీట్లకు గాను 7 వేల 107 ప్రవేశాలు నమోదుతో సుమారు 61.69 శాతం సీట్లు భర్తీ అయ్యాయని, సీట్ల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలలలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంపై దృష్టి సారించాలని తెలిపారు.వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు.జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు.భూసేకరణకు సంబంధించి అవార్డు జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్యఉన్నవ్యత్యాసాలను తగ్గించాలని తెలిపారు. అవార్డు జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించి రైతులకు తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు రాయితీ విత్తనాల పంపిణీపై అవగాహన కల్పించడంజరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అధికారులసమన్వయంతో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూవిద్యార్థులకుఅవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా, ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డి ఏ ఓ స్వరూప రాణి, డిహెచ్ఓ సువర్ణ, డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డివిఈహెచ్ఓ, డీఐఓ, వివిధ సంక్షేమ శాఖలఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)

భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నేడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ విగ్రహానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో జవహర్‌లాల్ నెహ్రూ అందించిన సేవలను, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన నెహ్రూ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురుప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నెహ్రూకు ఘన నివాళులర్పించారు.

2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర..

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాట్రేవుల కుమార్ .



భూపాలపల్లి జిల్లా (చిట్యాల) 14 నవంబర్ (విజన్ ఆంధ్ర) : చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాట్రేవుల కుమార్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా నియమించారు. 2001 సంవత్సరం నుంచే ఉమ్మడి చిట్యాల మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ కీలక భూమిక పోషించిన కాట్రేవుల కుమార్‌కు జిల్లా కార్యదర్శి పదవి దక్కడం పట్ల పలువురు ఉద్యమకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కాట్రేవుల కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్, చిట్యాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జన్నె యుగేందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని, ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం కొనసాగిస్తానని కాట్రేవుల కుమార్ స్పష్టం చేశారు.

60 రోజుల ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష శిక్షణ శిబిరం ముగింపు

- 300 మందికి పైగా విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ
- పరీక్ష పూర్తయ్యేంత వరకు ప్రతి క్షణం అత్యంత విలువైనది జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- కష్టపడి చదివిన వారికి విజయం తథ్యం
- ప్రిలిమినరీ, ఫిజికల్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఉచిత భోజనం, వసతితో తదుపరి శిక్షణ



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక డీటీసీ ప్రాంగణంలో 60 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షల ఉచిత శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. సెప్టెంబర్ 7 న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొని నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ పొందారు. శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 29 న ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష, డిసెంబర్ 20 న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్ష పూర్తయ్యే వరకు ప్రతి క్షణాన్ని ఎంతో విలువైనదిగా భావించి సమయాన్ని వృధా చేయకుండా చదవాలని సూచించారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు సూచించిన విషయాలను పాటిస్తూ పూర్తిస్థాయిలో పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. కష్టపడి చదివిన వారికి విజయం తప్పకుండా వరిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, ఇంగ్లీష్, ఇండియన్ హిస్టరీ, తెలంగాణ హిస్టరీ, తెలంగాణ ఉద్యమం, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ తదితర అంశాల్లో ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్, నల్గొండ ప్రాంతాలకు చెందిన నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ అందించడంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని, గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలను రెండు మూడు సార్లు నెమరువేసుకుంటూ సబ్జెక్టుల వారీగా ప్రాధాన్యత కేటాయించి చదవాలని సూచించారు. అదేవిధంగా ప్రిలిమినరీ పరీక్షలు, శారీరక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తదుపరి దశ శిక్షణను ఉచిత భోజనం, వసతి సదుపాయాలతో అందించనున్నట్లు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులు మాట్లాడుతూ మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు జిల్లా పోలీస్ శాఖ అందించిన ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉందని, జిల్లా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ అందించిన అధ్యాపకులను జిల్లా ఎస్పీ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు, రిజర్వ్

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌లో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 14 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఏఐ, డిజిటల్ మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం, ఏకాగ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మరిన్ని ఏసీలు ఏర్పాటు చేస్తామని, ఇతర మండలాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. జీపీఓ, డీఎస్సీ పోస్టుల భర్తీ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ చిత్రు మాట్లాడుతూ, గ్రంథాలయంలో కల్పించిన ఆధునిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఏకాగ్రత పెరుగుతాయని, విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, 12 మండల గ్రంథాలయాల పునరుద్ధరణతో పాటు ఏసీలు, కూలర్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 12 శాఖా గ్రంథాలయాలు, 13 పౌర పఠన మందిరాల ద్వారా సేవలు అందిస్తున్నామని, 1,36,680 పుస్తకాలు, 16,581 మంది సభ్యులు ఉన్నారని కార్యదర్శి వివరించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కవి సమ్మేళనం, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 20న ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రకాష్, శ్రీకాంత్, భండారి పోచన్న, జోగు రవి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడుసార్లు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని

- పిడి ప్రోత్సాహంతో ముందుకు వెళతాను

- విద్యార్థులను రాష్ట్రస్థాయికి కాకుండా జాతీయ స్థాయిలో నిలిచేందుకు కృషి చేస్తాను : పిడి వేణుగోపాల్






నారాయణపేట, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండలం పరిధిలోని విఠలాపూర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న వేణుగోపాల్ ఇప్పటికే రాష్ట్రస్థాయిలో పాఠశాలకు ఎన్నో బహుమతులను అందించిన ఘనత ఆయనకు దక్కిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో తనకంటూ ఒక స్థానం నిలుపుకున్న శిరీషను పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు పిడి వేణుగోపాల్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులు విద్యార్థినీలకు క్రీడలలో ఎంతో నైపుణ్యాన్ని నేర్పించేందుకు మా పాఠశాల పిడి వేణుగోపాల్ ప్రతినిత్యం ఎంతో కృషి ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ప్రార్థనకు వచ్చే విధంగా చూస్తూ విద్యార్థుల పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్దను అభినందించాల్సిందిగా ఆయన అన్నారు . అదేవిధంగా పిడి వేణుగోపాల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతినిత్యం చదువుతోపాటు క్రీడలలో కూడా వారిని చైతన్య పరుస్తూ మండల స్థాయి జిల్లా స్థాయి లతోపాటు రాష్ట్రస్థాయిలో కూడా మూడుసార్లు విద్యార్థిని తీర్చిదిద్దిన పీడిగా మా పాఠశాల తరఫున ఎంతో అభినందిస్తున్నామని అన్నారు. పిడి వేణుగోపాల్ మాట్లాడుతూ తనపై ప్రధానోపాధ్యాయులు ఎంతో నమ్మకం ఉంచి తనకు స్వాతంత్రం ఇచ్చినందుకు మా పాఠశాల తరఫున కెళ్ళి మూడుసార్లు రాష్ట్రస్థాయిలో విద్యార్థిని శిరీషను నిలిపించానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తమ పాఠశాల నుండి మండల స్థాయి తోపాటు రాష్ట్రస్థాయితో జాతీయస్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శిరీషను అభినందించారు. దీంతో గ్రామస్తులు కూడా పీడీ వేణుగోపాల్ ను మా గ్రామంలో క్రీడాకారులను రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో నిలిపేందుకు ఆయనకు ఎప్పుడు గ్రామస్తులము అండగా ఉంటామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రూ.500 కోట్లతో ఆస్టర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

-2027 మార్చి నుంచి 300 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు



హైదరాబాద్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లో వైద్య సేవలను విస్తరించే లక్ష్యంతో ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ కొండాపూర్‌లో రూ.500 కోట్ల పెట్టుబడితో 300 పడకల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రిలో 2027 మార్చి నుంచి వైద్య సేవలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా రెండేళ్లలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులతో 4 వేల నుంచి 4,400 పడకలను అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చి, మొత్తం సామర్థ్యాన్ని 15 వేల పడకలకు పైగా పెంచనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ సీఈఓ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ హైదరాబాద్ తమ విస్తరణ ప్రణాళికలో కీలకమని పేర్కొన్నారు. ఇండియా-2 సీఈఓ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఆసుపత్రితో హైదరాబాద్‌లో ఆస్టర్ హాస్పిటళ్ల సంఖ్య ఎనిమిదికి, పడకల సామర్థ్యం 1,700కు పైగా చేరుతుందని వెల్లడించారు. కొత్త ఆసుపత్రిలో 100 క్రిటికల్ కేర్ పడకలు, 10 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్మో తదితర సదుపాయాలతో పాటు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండనున్నాయని వెల్లడించారు.

నన్ను గెలిపిస్తే ప్రశ్నిస్తాం పోరాడుతాం పరిష్కరిస్తాం

టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా పరిధిలో తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లైన్స్ క్లబ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే బీసీ బిడ్డగా నిరుద్యోగ సమస్యలు తీర్చడానికి ముందుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీలు బీసీలకు అవకాశం ఇవ్వలేదని ఒక తెలంగాణ రక్షణ సేన మాత్రమే బీసీలను ఎమ్మెల్సీ అభ్యర్థులు గా ప్రకటించింది అని ఆయన అన్నారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన బహుజన బిడ్డగా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మీ ముందుకు వస్తున్నానని తెలంగాణ రక్షణ సేన వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు సమస్యలను నిరుద్యోగ యువత ఆవేదన తనకు క్షేత్రస్థాయిలో తెలుసునని పీహెచ్డీ సాధించి పేదరికం నుండి వచ్చిన వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన బీసీ బిడ్డకు అవకాశం కల్పించారని పేద వర్గాల అభ్యున్నత కోసం ఆమె చేస్తున్న కృషికి పట్టుదల మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి ఇస్మాయిల్ అన్నారు. పాలకులు ఉద్యమ ఆశయాలను నెరవేర్చలేదని విద్యార్థి ఉద్యమకారులను విస్మరించారని ప్రస్తుతం పాలక పక్షాలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమేనని ఇస్మాయిల్ విమర్శించారు .ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డగా తనను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు నల మాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రవీందర్రావు కల్వకుంట్ల కవితను విమర్శించే నైతిక హక్కు అతనికి లేదని అతని విషయాలేంటో ప్రజలకు అందరికీ తెలుసని నాకు కూడా తెలుసని వారి లెక్క భూ అక్రమలు కవిత చేయలేదని కవితను విమర్శించే హక్కు లేదని ఏనాడైనా మళ్ళీ విమర్శ చేస్తే తగిన బుద్ధి చెప్తాం అని చెప్పి వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గంధసిరీ వేణు మానుకోట పార్లమెంట్ ఇంచార్జి బోడా అనిల్ నాయక్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు ఉమేష్ కుమార్ సంఘం పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు

పేదింటి ఆడబిడ్డల ఉన్నత చదువులకు హెచ్ఏఎల్ చేయూత

- బాచుపల్లిలో గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం,

- విద్యతోనే పేదరికంపై విజయం ప్రపంచస్థాయి నైపుణ్యాలు అందించాలి,

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి,





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో):పేదింటి ఆడబిడ్డల కలలకు విద్యతో రెక్కలు తొడిగే బృహత్తర కార్యక్రమానికి హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) శ్రీకారం చుట్టింది. సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో బాచుపల్లిలో నిర్మించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదని, నాణ్యమైన విద్యతోనే జీవితాల్లో శాశ్వత మార్పు సాధ్యమని పేర్కొన్నారు. 760 మంది బాలికలకు బంగారు భవిష్యత్తు, ఈ విద్యాసంస్థ ద్వారా సుమారు 760 మంది బాలికలకు ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అణగారిన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. డేటా సైన్స్, బిజినెస్ అనలిటిక్స్ వంటి ఆధునిక కోర్సులతోపాటు కోడింగ్, డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం విద్యార్థినులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు.

విద్యార్థినులు ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి: హెచ్ఏఎల్ నిర్మించే విమానాలు దేశాన్ని ఆకాశంలో ఎగరేస్తే.. ఈ విద్యాసంస్థ పేదింటి ఆడబిడ్డల ఆశయాలను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని మంత్రి అన్నారు. విద్యార్థినులు ఐఏఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎవరెస్టును అధిరోహించిన గురుకుల విద్యార్థిని గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గుగులోతు రవి, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు ఖర్చు చేస్తోందన్నారు. గురుకుల విద్యార్థిని మాలావత్ పూర్ణ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. బాలికల విద్యాభివృద్ధికి హెచ్ఏఎల్ అందించిన సహకారాన్ని అభినందించారు. మంత్రి ప్రస్థానం స్ఫూర్తిదాయకం: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ,పేదరికం నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ క్యాబినెట్ హోదాకు ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కళాశాలలో చదివే విద్యార్థినులు ఉన్నత స్థానాలకు చేరుకుని దేశ, సమాజ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.


విద్యే శాశ్వత సంపద, హెచ్ఏఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రవి మాట్లాడుతూ,పేద విద్యార్థినుల విద్యాభివృద్ధికి భవన నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ సంస్థకు గర్వకారణమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి, ఉత్తమ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్య జీవితానికి అందించే అత్యంత విలువైన, శాశ్వతమైన సంపద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డైరెక్టర్ హెచ్ఆర్, డాక్టర్ ఎం.జి. బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ సీఎఫ్ఓ డాక్టర్ బరేన్య సేనాపతి, డైరెక్టర్ (ఇంజినీరింగ్ అండ్ ఆర్ అండ్ డీ) అజయ్ కుమార్ శ్రీవాస్తవ, డైరెక్టర్ ఆపరేషన్స్, పి.బి. రంగారావు, జీఎం హెచ్ఆర్ ఎస్.ఎస్. చాందేల్, ఏవీ మురళీకృష్ణ ఏడీ, ఉమా ఎన్. రావు చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్, చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్సీ అభివృద్ధి శాఖ వీసీ అండ్ ఎండీ మల్లయ్య భట్టు, మంత్రి ఓ ఎస్ డి వై. జె .విజయ్ కుమార్ , ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్, హెచ్ఏఎల్, గురుకుల సంస్థల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం కమిషనర్‌తో ఫలించిన చర్చలు

- 33 రోజుల రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక ముగింపు

- ఐదుగురు సభ్యుల కమిటీతో మూడు నెలల పాటు సమగ్ర అధ్యయనం చేయాలని కమిషనర్ నిర్ణయం

- సహకరించిన ప్రతి ఒక్కరికి యూనియన్ నాయకులు ధన్యవాదాలు



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 33 రోజులుగా నిరంతరంగా చేపట్టిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ఎట్టకేలకు తాత్కాలికంగా ముగిశాయి. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కమిషనర్‌తో నిర్వహించిన చర్చలు ఫలప్రదం కావడంతో ఉద్యోగులు సమ్మెను తాత్కాలికంగా విరమించి తిరిగి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, మూడు నెలల పాటు ఉద్యోగుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉద్యోగుల్లో కొంతమేర ఆశాభావం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం యూనియన్ జిల్లా అధ్యక్షులు కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం రావడంతో 33 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు ఐదుగురు సభ్యుల కమిటీ మూడు నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరూ తిరిగి విధుల్లో చేరుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా శనివారం రెండో శనివారం కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) అందుబాటులో లేకపోవడంతో జిల్లా ప్రోగ్రామ్ అధికారి (డీపీఓ) బిక్షపతికి ఉద్యోగులు తమ జాయినింగ్ లెటర్లను అందజేశారు. గత 33 రోజులుగా ఉద్యోగులు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సహకరించిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేకంగా ప్రింట్ అండ్ మీడియా మిత్రులకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తాజాగా కమిషనర్‌తో జరిగిన చర్చలు ఫలించడంతో ఉద్యోగులు విధుల్లోకి తిరిగి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ నాయకులు రాఘవేందర్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నర్సింగ్‌రావు, డాక్టర్ మోనేష్ చారి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్వేతాశ్రీ, డాక్టర్ వినోద్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ విజయ్, డాక్టర్ భవాని, ఏఎన్ఎంలు సావిత్రమ్మ, సుజాత, పుష్ప, అంబుబాయి, దీవిక, సుజాతరాణి, రాజేశ్వరి, సుమిత్ర, జీఎన్ఎంలు భానుప్రియ, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు



బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు: బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): 10 ఏండ్లు బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ తెలంగాణలో అధికార పార్టీలు ప్రజా ఉద్యమాన్ని ప్రతిపక్షాన్ని అణచివేతలు బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు డివిజన్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి. ప్రజాఅవసరాలు సమస్యపై పట్టిలేని అధికార పార్టీ ప్రజా పోరాటం లో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ లు చేసి తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ నీచమైన రాజకీయాలు చేయడం మానుకోవాలి. గత నెల క్రితం ఢిల్లీ జంతర్మంతర్ లో విద్యార్థుల ఎస్ ఐ ఆర్ పేరుతో ధర్నాకు పోయిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతియుత నిరసనకు కేంద్రం అనుమతి ఇస్తే , ధర్నా ముసుగులో విదేశీ తొత్తులు అసాంఘిక శక్తుల కలుపుకొని అరాచకాలు విధ్వంసం సృష్టించడం ప్రజలందరికి తెలిసిందే. కానీ తెలంగాణలో పాలన అడిగే వారిని అణిచివేయడమే లక్ష్యంగా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అయ్యప్ప మాలలో ఉండి ఇంటిదగ్గర లేకపోతే లొకేషన్ పెట్టుకుని వచ్చి మరి వెతికి పట్టుకు రావడం కాంగ్రెస్ పార్టీ కె చెల్లు. బీజేపీ నాయకులను మందస్తు అరెస్టులు చేసి ప్రతిపక్షాన్ని గొంతు నొక్కి ప్రజా గళాన్ని బంధి చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వశీ కు నూకలు చెల్లినాయని అర్థం అయింది. ఎప్పుడు కూడా ప్రజల కోసం పోరాడే ప్రతిపక్షశీ గొంతులను నొక్కి ముందస్తు అరెస్ట్ చేసిన ప్రభుత్వం నిలబడలేదు .అది గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ త్వరలో అధికార కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిశీచారు. ముందస్తు అరెస్ట్ అయినవారిలో మల్లంపేట్ బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు ఉన్నారు.

నవంబర్ 16న పిల్లల ప్రజావాణి

బాలల హక్కులపై అవగాహనకు

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ చొరవ,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించి, వారి సమస్యల పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంచేందుకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా, 2026 నవంబర్ 16న "పిల్లల ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహించబడుతుంది. సాధారణ ప్రజావాణి జరిగే ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వేదిక ద్వారా పిల్లలు తమ విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలియజేసి వినతిపత్రాలు సమర్పించవచ్చు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, వేధింపులు, దోపిడీ వంటి సమస్యలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. అందిన వినతులపై సంబంధిత శాఖల సమన్వయంతో తగిన తదుపరి చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది అని తెలిపారు. జిల్లాలో పిల్లల సంక్షేమం, సంరక్షణ, సమగ్ర అభివృద్ధి కోసం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వివిధ కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోంది. ఈ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడం, వారి హక్కుల పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం "పిల్లల ప్రజావాణి" ప్రధాన లక్ష్యం. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కోరారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సదర్ సమ్మేళనం:

- ఆల్విన్ కాలనీలో ఘనంగా సదర్ ఉత్సవాలు,

- ముఖ్య అతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జలకన్య హోటల్ వద్ద అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి వారు సదర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. దీపావళి మరుసటి రోజు సదర్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం తెలంగాణలో ఆనవాయితీగా వస్తోందని అన్నారు. సదర్ సమ్మేళనం ఒక కులానికి మాత్రమే పరిమితమైన వేడుక కాదని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వంతో పాటు యావత్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సదర్ ఉ

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇంజనీరింగ్ పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష



శేరిలింగంపల్లి .నవంబర్ 14:(విజన్ ఆంధ్ర) : జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) విభాగపు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహణ ఈ సమావేశంలో ఎస్.ఈ అన్ని సర్కిళ్ల ఈఈలు డిఈఈలు ఏఈలు మరియు హెచ్.డి తదితర అధికారులు పాల్గొన్నారు. జోన్ పరిధిలో జరుగుతున్న మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాలు 'వర్క్ ఫ్రమ్ పార్క్' మరియు 'వన్ వార్డ్ ఎప్రి డే' వంటి వివిధ అభివృద్ధి పనుల పురోగతిని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు జోనల్ కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు: రికార్డులు & బోర్డుల ఏర్పాటు: పూర్తయిన అన్ని పనులకు సంబంధించిన ఎం.బి. రికార్డులను వెంటనే నమోదు చేయాలి. పనులు పూర్తయిన ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా 'వర్క్ కంప్లీషన్ బోర్డులు' ఏర్పాటు చేయడంతో పాటు, ఆ పనులకు సంబంధించిన వీడియోలను చిత్రీకరించి పీ.ఎం.యూ కు పంపించాలి. ఫిర్యాదుల సత్వర పరిష్కారం: 'మై క్యూర్' (వీఎజఖ=ఙు) ఫిర్యాదులతో పాటు, ఎక్స్ (ఎఇ్ఖవతీ), పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలు (ూాఒజవతీంవ చీవఒం), మరియు ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించాలి. నాణ్యత & ఐకానిక్ ప్రాజెక్టులు: చేపట్టే ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ఫుట్‌పాత్‌లు, శ్మశాన వాటికలు జంక్షన్లు, ఫ్రీ-లెఫ్ట్‌ల ఏర్పాటు మరియు నీరు నిలిచే ప్రాంతాల పరిష్కారం వంటి ఐకానిక్ ప్రాజెక్టులను మరింత ఎక్కువ సంఖ్యలో చేపట్టాలి. నూతన పనుల ప్రారంభం: ఇటీవల మంజూరైన ఇంకుడు గుంతల పనులు మరియు విలీన ప్రాంతాల డ్రైనేజీ ప్యాకేజీ పనులను తక్షణమే క్షేత్రస్థాయిలో ప్రారంభించే అంశంపై సమావేశంలో చర్చించి, తగు సూచనలు చేశారు.

కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ కాలనీ లో సీనియర్ నాయకులు సుబ్బారావు మరియు వారి మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసములో కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులతో కలసి చెట్ల నీడలో (ప్రత్యేకించి ఉసిరి చెట్టు నీడన) కలసి భోజనం చేయటాన్ని వన భోజనం అంటారు. ప్రకృతితో మన బంధాన్ని గుర్తుచేసుకునే రోజుగా చెప్పవచ్చు అని వానా కాలం తర్వాత వచ్చే శీతాకాలంలో వచ్చే కార్తీక మాసంలో వచ్చే శ్వాసకోస వ్యాధులు, జ్వరాలు ప్రజలను ఇబ్బంది పెడుతుంటాయి. వనభోజనం కారణంగా వివిధ రకాల ఆయుర్వేద మొక్కలు, వృక్షాల నుండి వచ్చే గాలి అందరికి దివ్య ఔషధంగా పనిచేస్తోంది. వన భోజనాలు చేయడంవలన మన ఆరోగ్యం మాత్రమే కాదు, ప్రకృతిని కాపాడుకున్న వాళ్ళం అవుతాము అని, పర్యావరణ పరిరక్షణ అనే భావన ఈ వనభోజనాలలో అంతర్లీనంగా దాగి ఉంది అని. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందనే సందేశం ఈ వనభోజనాలలో దాగి ఉంది అని . వన భోజనాలు వంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు రావడం, బాధ్యతలు ఏర్పడటం, బంధు మిత్రుల మధ్య సాన్నిహిత్యం, భావ వ్యక్తీకరణ నైపుణ్యం పెరుగుతుంది అని ,సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి అని తెలిపారు

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి

- అనిల్ కుమార్ యాదవ్





శేరిలింగంపల్లి.నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : బాలల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల ప్రాంతంలోని శిశు మంగళ అనాథ ఆశ్రమంలో ఉన్న బాలబాలికలకు ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి భారత దేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మ దిన సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా నమ్మిన నెహ్రూ గారికి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన జన్మదినం ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం కి విచ్చేస్తున్న రాహుల్ గాంధీ కి స్వాగతం తెలిపారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేకంగా చట్టం చేయడాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాబినెట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాసేవలో యువ నాయకుడి ప్రత్యేక ముద్ర..

యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం!

300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు..





శేరిలింగంపల్లి. నవంబర్ 14:(విజన్ ఆంధ్ర) : మియాపూర్: ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో, నివ్రితి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో మియాపూర్‌మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని నివ్రితి హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. ఈ శిబిరం ద్వారా 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం.. ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం ఈ శిబిరంలో 300 మందికి పైగా ప్రజలు వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు, అవసరమైన మందులు, ఆరోగ్య మార్గదర్శకాలను ఉచితంగా పొందారు. మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని కుటుంబాలకు అండగా నిలవడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న యువ నాయకుడని, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని తెలిపారు.

వాసవి కల్యాణ మండపం "పద్మశ్రీ రమేష్ గెల్లి హాల్ " ఘనంగా ప్రారంభం





హైదరాబాద్,నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : సమాజ హితం కోసం నిరంతరంగా ఎంతో మంది పేదలకు, అర్హులకు తమ వంతు బాధ్యతగా సేవలందిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రముఖ వాసవి సేవా కేంద్రం మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రినోవేటెడ్ వాసవి కల్యాణ మండపం' "పద్మశ్రీ రమేష్ గెల్లి హాల్ " ను శుక్రవారం సాయంత్రం ఆనందోత్సవాల మధ్య అతిథులు వాసవి ప్రముఖుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా జ్యోతి ప్రకాశనం చేసి ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం లకడీకాపూల్, సెన్సేషన్ థియేటర్ ఎదురుగా, ఖైరతబాద్ , హైదరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ రెనోవేటెడ్ వాసవి కల్యాణ మండపం "పద్మశ్రీ రమేష్ గెల్లి హాల్ " ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్, జిఎంఆర్ గ్రూప్, గ్రంధి మల్లికార్జున రావు, గౌరవ అతిథులుగా సేవ మూర్తి 'పద్మశ్రీ' రమేష్ గెల్లి, చీఫ్ అడ్వైసర్ వాసవి సేవా కేంద్రం, ఎమ్మెల్సీ, బొగ్గరపు దయానంద్ ఇతర ప్రముఖులు హాజరై రెండు నెలల లోనే ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన ఈ రినోవేటెడ్ వాసవి కల్యాణ మండపం "పద్మశ్రీ రమేష్ గెల్లి హాల్ " ను ప్రారంభించారు. అద్భుతంగా తయారు చేసిన ఈ కళ్యాణ మండపం మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను, ఇంజినీర్ ను, కళ్యాణ మండపానికి సహకరించిన ఇతర సభ్యులు, దాతలను అభినందించి సత్కరించారు. వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రయ్య, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నేత్రపర్వంగా సాగిన ఈ కార్యక్రమంలో రమేష్ గెల్లి మాట్లాడుతూ, తన పేరును ఈ కళ్యాణ మండపానికి పెట్టినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరూ సేవాస్ఫూర్తితో తమ వంతు బాధ్యతగా సేవలందించి మంచి పేరు సంపాదించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రధాన అతిథులు గ్రంధి మల్లికార్జున రావు, కళ్యాణ మండపం ప్రధాన దాత రమేష్ గెల్లి ని, ఇతర వాసవి ప్రముఖులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారుడు, సేవ స్ఫూర్తి, కొండల్ మల్లికార్జున్, చికాట్ల అశోక్ కుమార్,అలంపల్లి రవి కుమార్, కుర రఘువీర్, కాసనగొట్టు రాజశేఖర్ గుప్త, కొల్పూరు రమేష్, కోట్రికే భాస్కర్ గుప్తా, చైర్మన్ వాసవి కల్యాణ మండపం కమిటీ, ఘంటసాల బాలాజీ చైర్మన్ నిర్మాణ కమిటీ, నేరెల్ల జనార్ధన్ రావు కోఆర్డినేటర్ నిర్మాణ కమిటీ, వాసవి సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేశ్వర్, ట్రెజరర్ తెలుకుంట పూర్ణ చందర్ రావు ఇతర వాసవి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.


ఘనంగా శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు

- హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి,

ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

- ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆత్మకూరు





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పవిత్రమైన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి జాతర అంబరాన్నంటింది. జాతరను పురస్కరించుకుని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం నుంచి నిర్వహించిన స్వామివారి ఆభరణాల ఊరేగింపు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

భక్తజనసంద్రోహం మధ్య కోలాహలం

ఆత్మకూరు మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ఆభరణాల ఊరేగింపు భక్తుల జయజయధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సాహభరితంగా సాగింది. స్వామివారి ఉత్సవాన్ని కనులారా తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆత్మకూరు పరిసర ప్రాంతాలు పూర్తిగా పండుగ వాతావరణాన్ని తలపించాయి.

భావితరాలకు సంప్రదాయాలను అందించాలి :మంత్రి వాకిటి శ్రీహరి

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి జాతర తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక ఉత్సవమని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సాంప్రదాయాలను కాపాడుతూ వాటిని భావితరాలకు అందించడం మనందరి ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షించారు.

భక్తి సంప్రదాయాలకు ప్రతీక కురుమూర్తి జాతర: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కురుమూర్తి స్వామి జాతర ప్రాంత ప్రజల అచంచలమైన ఆధ్యాత్మిక విశ్వాసాలకు, భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఆత్మకూరు నుంచి ప్రారంభమైన ఆభరణాల ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. క్షేత్ర వైభవాన్ని మరింత ఇనుమడింపజేస్తూ, జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగమణి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల గురుకుల పాఠశాలలో ఘనంగా అండర్-14, 19 జిల్లా క్రీడలు ప్రారంభం!





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా పరిధిలోని చిట్యాల గురుకుల పాఠశాల వేదికగా అండర్-14 మరియు అండర్-19 వయసు విభాగాల జిల్లా స్థాయి క్రీడా పోటీలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ (డీఎస్ఓ) శ్రీనివాస్, సీఎంఓ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, ఉత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షాట్ పుట్, అథ్లెటిక్స్ తదితర విభాగాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని హోరాహోరీగా తలపడుతున్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సత్కారం పోటీల్లో భాగంగా సెమీఫైనల్స్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 'మై భారత్' మహబూబ్ నగర్ ఇంచార్జి రాజేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెమెంటోలు (జ్ఞాపికలు) అందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల కళాశాల ప్రిన్సిపాల్ బి. గురువయ్య గౌడ్, చిట్యాల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, నిర్వాహకులు కృష్ణ కుమార్, ధనుంజయ్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, నరేంద్ర, నవీన్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా

'ఒమేగా. మరియు 'పి ఆర్ కె. హాస్పటల్లో సౌజన్యంతో ఉచిత మధుమేహ పరీక్షలు



శేరిలింగంపల్లి. నవంబర్ 14: (విజన్ ఆంధ్ర) : ఉదయం ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ లో గల పి .జె. ఆర్ .స్టేడియంనందు ఉదయము గం. 6.15 ని. నుండి గం. 9.45 ని. వరకు ఉచిత మధుమేహ, రక్తపోటు మరియు పల్స్ పరీక్షలు ఓమెగా/ూ=ఖ హాస్పిటళ్ళ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " లిఈరోజు 160 దేశాలలో మధుమేహ వ్యాధి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు మరియు పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది. ఈ వ్యాధి సుమారు 100 కోట్ల ప్రజలు ఉన్న జనాభాలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 58.9 కోట్ల మంది పెద్దలు మధుమేహంతో జీవిస్తున్నారు. మధుమేహం మనం తీసుకునే ఆహారం నుండి ఉత్పత్తి అయ్యే గ్లూకోజ్ ను ప్రాసెస్ చేయడంలో మరియు వినియోగించుకోవడంలో శరీరము విఫలమయ్యే రుగ్మతే డయాబెటిక్ వ్యాధి"లి అని అన్నారు. లి"మారుతున్న జీవనశైలి మరియు పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల కారణంగా దాదాపుగా ప్రతి కుటుంబములో ఒక డయాబెటిక్ పేషెంట్ ఉన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది. యిది ఒక సైలెంట్ కిల్లర్. శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపిస్తూ మనిషి ఆయుష్షును తగ్గిస్తూ ఉంది, యిది దీర్ఘ కాలిక వ్యాధి, ఈ వ్యాధి వలన ఆర్థిక, ఆరోగ్య మరియు ప్రాణవష్టం జరుగుతూ ఉంది. నష్ట నివారణకైన ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) మరియు ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ సంయుక్తంగా వ్యాధిని అదుపులో ఉంచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రపంచ వ్యాప్తంగా నవంబరు14వ తారీఖున ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం ' బిమధుమేహంపై ముందస్తు చర్య'బి . ఈ కార్యక్రమం ఈరోజునే నిర్వహించడానికి ప్రధాన కారణం ఇన్సులిన్ మందును కనిపెట్టిన సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన రోజు కావడమే"లి అని అన్నారు. "ఈ వ్యాధి మూడు రకాలు. 1. టైప్ 1: ఎక్కువగా పిల్లలకు వస్తూ ఉంటుంది. 2. టైప్ 2: పెద్ద వయసు వారు ఎక్కువగా ఈ వ్యాధి బారిని పడుతున్నారు. జస్టేషనల్ డయాబెటిస్ ఇది ఎక్కువగా మహిళలకు గర్భము దాల్చిన సమయంలో వస్తూ ఉంటుంది. ఈ వ్యాధి వలన గుండె జబ్బులు, నరాలు దెబ్బతినడం, మూత్రపిండాలు దెబ్బతినడం, కంటి చూపు తగ్గిపోవడం, అరికాళ్ళు స్పర్శ కోల్పోవడం, చర్మ వ్యాధులకు గురికావడం, పురుషులకు అంగ స్తంభన జరగకపోవడం, నిరాశకు గురికావడం, రక్తపోటు మరియు దంత సమస్యలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు తెలుపుతున్నారు" అని వ్యాధి లక్షణాలు: తరచు మూత్ర విసర్జనకు వెళ్ళవలసి రావడం, కంటి చూపు మందగించడం, ఆకస్మికంగా బరువు తగ్గడం లేదా పెరగడం, విపరీతమైన దాహం వేయడం, నీరసంగా ఉండటం, ఎక్కువ ఆకలి వేయడం, నోరు, గొంతు ఎండి పోయినట్టు అనిపించడం, చేతులు మరియు కాళ్ళకు స్పర్శ తెలియక పోవడం, చర్మంపై ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటివి కనిపించడం, చర్మం పొడిబారడం, దురదలు రావడం, వినికిడి లోపం ఏర్పడటం, మానసిక అశాంతి, శరీరంలోని కొన్ని ప్రదేశాలలో చర్మం రంగుమారి దళసరి కావడం మొదలగునవి వ్యాధి నివారణకు వైద్యుల సలహాల మేరకు సమతుల్యమైన జీవనశైలిని పాటించాలి. పోషకాహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వైద్యుల సలహా మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండ మందులు వాడాలి. అధిక పైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి, గ్రీన్ ప్రొటీన్లు, ఆరోగ్య కరమైన క్రొవ్వులు ఉన్న ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యం. యోగా, ధ్యానం, ఏరోబిక్ వ్యాయామం చేయాలి. ఆహారంలో ఉప్పు తక్కువగా వాడాలి. భోజన విషయంలో సమయపాలన పాటించాలి. వ్యాధిగ్రస్తులు తీసుకునే ఆహారం ఒక్కసారే కాకుండా కొద్దికొద్దిగా ఎక్కువ సార్లు తీసుకుంటూ ఉండాలి. ఆహారంలో తృణ ధాన్యాలను ఎక్కువగా ఉపయోగించాలి. సాధారణ టీ, కాఫీలను తగ్గించి లెమన్ టీ లేదా అల్లం త్రాగవచ్చు. అత్యధిక మధుమేహ వ్యాధి గ్రస్తులున్న దేశాలలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరగకుండా చూసుకోవడమే ఉత్తమ మార్గం"లి అని తెలిపారు. లి"సాధారణ షుగర్ లెవల్స్ తినక ముందు 70 నుండి 100. అలాగే తిన్న 2 గంటల తరువాత మందులు వాడకుండా 70 నుండి 120 ఉంటే వారికి డయాబెటిక్ లేనట్టు. అలాగే మందులు వాడకుండా ఎహా1ఛ (మూడు నెలల సరాసరి) 5.5 ఉంటే డయాబెటిక్ లేనట్టు. అంతకంటే ఎక్కువ ఉన్నయెడల వ్యాధి ఉన్నట్టే అని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి"లి అని ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, జనార్ధన్, వీ.ూా. నారాయణ, పాలం శ్రీను, నారాయణరెడ్డి, కౌండిన్యశ్రీ నండూరి వెంకటేశ్వరరాజు,బాల్‌రాజ్ మరియు హాస్పటల్ ప్రతినిధులు జాకీర్ హుస్సేన్ మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

బాలల హక్కుల పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యం

- జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత



ములుగు నవంబర్ 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి : పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే గ్రామ బాలల సభల లక్ష్యమని జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నబోయినపల్లి, శివపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ బాలల సభలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచే సమిష్టి కృషి జరగాలని, పిల్లలకు వివక్ష, హింస లేని సురక్షిత వాతావరణం కల్పించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని, ఆపదలో ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. గత ఏడాది నుండి ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడంతో శివపురంను లి"బాల్య వివాహ రహిత గ్రామంగా"లి ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజనను, గ్రామస్తులను ప్రేమలత అభినందించారు. అనంతరం చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాల, గోగుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

పెంచిన పన్నులు తగ్గేవరకు ఎవరూ కట్టొద్దు..

- వ్యాపారులకు అండగా బీఆర్ఎస్ ఉంటుంది

- జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు.



ములుగు నవంబర్ 14;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు పట్టణంలో పెంచిన మున్సిపల్ పన్నులను తగ్గించే వరకు ఎవరూ కట్టవద్దని, వ్యాపారుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తేల్చి చెప్పారు. పన్నుల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు బైకని సునీత, బైకని అనూష, రేసోజు పద్మ, కోయిల లక్ష్మి, గోనెల భరత్ లు చేస్తున్న కార్యక్రమాల నేపథ్యంలో శుక్రవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గత మూడేళ్లలో ములుగులో వ్యాపారాలు తీవ్రంగా కుదేలయ్యాయని, రియల్ ఎస్టేట్ లావాదేవీలు లేవని, అద్దెలు, కరెంటు బిల్లులు, జీతాల భారంతో వ్యాపారులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో పన్నుల భారం మోపడం సరికాదన్నారు. వ్యాపారుల అభిప్రాయం తీసుకోకుండా పన్నులు పెంచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, పెంపును వెంటనే నిలిపివేసి బహిరంగ చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. "వ్యాపారులు భయపడొద్దు. మీ గొంతుకై మేము ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ములుగు అభివృద్ధి అంటే పన్నులు పెంచడం కాదు, ప్రజల ఆదాయం పెంచడం" అని లక్ష్మణ్ బాబు అన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం అండగా ఉంటా

- ముస్నేపల్లి కుమార్ గౌడ్



ములుగు నవంబర్ 14;విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేటి బాలలే రేపటి భారత పౌరులని, వారి భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సర్పంచుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు, ఇంచర్ల సర్పంచ్ ముసినిపెల్లి కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నెహ్రూ జయంతి – బాలల దినోత్సవం సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాలలో ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం జైలు జీవితం గడిపి, తన జీవితాన్నే దేశం కోసం త్యాగం చేసిన మహనీయుడు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, చిత్తశుద్ధితో కూడిన పాలన వల్లే నేడు దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. పిల్లలంటే నెహ్రూకు ఎనలేని ప్రేమ అని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. నెహ్రూ ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు విద్య, క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల సమస్యలను ప్రిన్సిపాల్, విద్యార్థులు తన దృష్టికి తీసుకురాగా, మంత్రి సీతక్క సహకారంతో త్వరితగతిన పరిష్కరిస్తానని కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్.సి.ఓ పద్మిని, పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్, వార్డు సభ్యులు కొట్టెపాక శ్రీనివాస్, ఉసికెమల్ల మనోహర్, నక్క రోజారాణి, నక్క రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తల్లో నిజాయితీ, నిష్పక్షపాతమే పత్రికకు బలం - ఎడిటర్ నరేందర్





హైదరాబాద్ నవంబర్ 14; విజన్ ఆంధ్ర డైలీ తెలుగు దిన పత్రిక ఎడిటర్ నరేందర్ , తెలంగాణ, ఆంధ్ర ఉభయ రాష్ట్రాల ఇన్చార్జి మహేశ్వర రావు లను ములుగు జిల్లా పాత్రికేయ మిత్రులు శనివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని విజన్ ఆంధ్ర హెడ్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎడిటర్ నరేందర్ కు, ఇన్చార్జి మహేశ్వర రావుకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎడిటర్ నరేందర్ మాట్లాడుతూ, వార్తలు రాసే విధానంపై పాత్రికేయులకు మార్గదర్శకాలు చేశారు. నిజాయితీ, నిష్పక్షపాత వార్తలే పత్రిక అభివృద్ధికి పునాది అని, గ్రామస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విలేకరులే పత్రికకు నిజమైన బలమని, ప్రతి వార్త క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలు సేకరించి, రెండు వైపులా అభిప్రాయాలు తీసుకొని రాయాలని సూచించారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రతినిధి ఆవుల వెంకన్న, పిలక వెంకట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్ దాసరి నారాయణరావు, నూతి వెంకటేశ్వర్లు, గోల్కొండ మహేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత

ములుగు నవంబర్ 14; విజన్ ఆంధ్ర ప్రతినిధి : పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే గ్రామ బాలల సభల ప్రధాన లక్ష్యమని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఇ.పి. ప్రేమలత అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నబోయినపల్లి, శివపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ బాలల సభలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణకు గ్రామస్థాయి నుంచే సమిష్టి కృషి జరగాలని, పిల్లలకు వివక్ష, హింస లేని సురక్షిత వాతావరణం కల్పించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది నుంచి ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడంతో శివపురంను “బాల్య వివాహ రహిత గ్రామంగా“ ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ, చిన్నారులు సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ మధ్య తేడా తెలుసుకోవాలని, ఆపదలో ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాల, గోగుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రేమలత అభినందించారు.

సగర కులస్తులను బీసీ-ఏ లో చేర్చాలి

- కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

- జిల్లా సాగర సంఘం అధ్యక్షుడు మూడల తిరుపతయ్య సాగర్ పిలుపు



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : సగర కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కు మార్చాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 16 (సోమవారం) నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరసన ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా సాగర సంఘం అధ్యక్షుడు మూడల తిరుపతయ్య సాగర్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మరికుంట జిల్లా సగర కళ్యాణ మండపం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ముఖ్య నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సగర బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాగర సంఘం ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్, జిల్లా ముఖ్య సలహాదారుడు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర కోశాధికారి చీర్ల విష్ణు, రాష్ట్ర నాయకులు పెబ్బేరు శ్రీనివాసులు సాగర్, వనపర్తి మండలం అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, వనపర్తి పట్టణ అధ్యక్షులు బుజ్జన్న, వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల దేవస్థానంలో వైభవంగా ప్రతిష్టా మహోత్సవం




కీసర, నవంబర్ 14, విజన్ ఆంధ్ర : చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆండాళ్ అమ్మవారు రామానుజ శ్రీ మనవాల మహాముని నమ్మాల్వార్ ధ్వజస్తంభం గోపుర కలశ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. యాదాద్రి రిటైర్డ్ ప్రధాన అర్చకులు నల్లందిగుల్ నరసింహాచార్యులు మంత్రోచ్చరణల మధ్య ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏకకాలంలో అన్ని ప్రతిష్టలు జరిగాయి.భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామి వారితో పాటు అమ్మవారిని, ఆల్వార్ లను దర్శించుకున్నారు. మహా పూర్ణాహుతి గోదా కళ్యాణం తో ఈ యొక్క ప్రతిష్ట మహోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమం లో ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూరులో 564 మందికి చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ

ఈ నెల 19 నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభం





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వా.. కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను అందజేశారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ప్రజలపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలిపివేయకుండా పేదలకు అందిస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ

రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలో ఇప్పటివరకు 650 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కొత్త రేషన్ కార్డులు అందజేసి, ప్రతీయూనిట్‌కు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

స్థానికంగా డయాలసిస్ సేవలు..

రహదారుల అభివృద్ధి

ఆత్మకూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే ఉన్న పెన్షన్లను కొనసాగిస్తూనే.. తాజాగా దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డయాలసిస్ రోగులతో కలిపి మరో 564 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో డయాలసిస్ చికిత్స కోసం వనపర్తి, మహబూబ్‌నగర్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆత్మకూరులోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానికంగా సేవలు అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే జూరాల వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, ఆత్మకూరు నుంచి మంత్రాలయం వరకు నాలుగు లైన్ల రహదారిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

మహిళా సాధికారత – విద్యకు పెద్దపీట

మహిళా సాధికారతతోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నామని మంత్రి తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని, విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావచ్చని సూచించారు.

నవంబర్ 19 నుంచి పింఛన్ల అందజేత

ఈ నెల 19వ తేదీన ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరికీ చేయూత పెన్షన్ నగదును అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే పింఛన్లు పొందుతున్న వారికి యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి, వైస్ చైర్మన్, మార్కెట్ యార్డు చైర్మన్ రహమతుల్లా, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్, డీఆర్డీఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 19 నుండి ఇందిరమ్మ ఆరోగ్యభీమ ప్రారంభం

నెహ్రూ గారికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ నవంబర్14:(విజన్ ఆంధ్ర) : భారతదేశ మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మేయర్ ఉమారాణి లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి,విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టిన వ్యక్తి అని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ గారితో కలిసి పాల్గొని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, ఆ పోరాటంలో 9 సంవత్సరాలు జైలు వెళ్లి జైలు జీవితం గడిపారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో 20 గ్రామాలకు కరెంటు ఉండేది,రవాణా వ్యవస్థ గాని,మౌలిక సదుపాయాలు గాని,ఆర్థిక వ్యవస్థ గానీ చిన్నబిన్నంగా ఉండేవని, వీటిని నెహ్రూ గారు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారని, ఈ రోజు దేశంలో అన్ని గ్రామాలకు కరెంటు,రోడ్లు ఉన్నాయంటే అది నెహ్రూ తీసుకువచ్చిన సంస్కరణల వల్లనే అని, వ్యవసాయ రంగంలో విదేశాల నుండి విత్తనాలు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని,విద్యారంగంలో అఖిల వంటి వ్యవస్థను తీసుకువచ్చారని,నెహ్రూ గారికి పిల్లలంటే ఎంతో మక్కువ కాబట్టి ఆయన జయంతి రోజును బాలల దినోత్సవంగా పురస్కరించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందరూ కలిసి రాష్ట్రంలో ఇందిరమ్మ ఆరోగ్యభీమ పథకం ప్రారంభించడం జరుగుతుందని,దీని ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం అమలవుతుందని అన్నారు. ఇప్పటివరకు ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదు అని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 18 లక్షల కుటుంబాలకు బీమా పథకం వర్తిస్తుందని, జిల్లాలో 4 లక్షల 51 వేల 188 కుటుంబాలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. గతంలో రైతు కుటుంబాలకు మాత్రమే బీమా పథకం ఉండేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆరోగ్య బీమా అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ నెహ్రూ దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో కీలకపాత్ర పోషించారని అదేవిధంగా దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని ఆయన అన్నారు. నెహ్రూ లండన్ లో చదువుకొని భారతదేశానికి అలాంటి విద్య అందాలను ఆలోచనతో ఐఐటి ఇస్రో గొప్ప విద్యాలయాలు ప్రారంభించిన మహోన్నత వ్యక్తి అని ,అదేవిధంగా అధునాతన దేవాలయాలు అని చెప్పుకొనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గానీ,, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వాని ఆయన ముందు చూపుతో నిర్మించడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో ఇంగ్లాండ్ అమెరికా వంటి దేశాలు ఇబ్బందులు పడుతుంటే, భారతదేశం మాత్రం నెహ్రూ ముందు చూపుతో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా తట్టుకునే గొప్ప శక్తిగా నిలబడుతుంది అని ,నెహ్రూ సంస్కరణలు దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈరోజు బీజేపీ నాయకులు నెహ్రూ చేసిన సేవలను మరచిపోయి ఆయనపై విమర్శలు చేస్తున్నారని ,బిజెపి నాయకులు మాట్లాడుతున్న మాటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గమనిస్తున్నారని మీకు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆలోచనలతో దేశంలో ఇందిరమ్మ ఆరోగ్య భీమా పథకం ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుంది అని దీని ద్వారా రాష్ట్రంలోని రేషన్ కార్డును అన్ని కుటుంబాలకు 5 లక్షల ఆరోగ్య భీమా అందించడం జరుగుతుంది అని ప్రతి కుటుంబానికి అండగా నిలబడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకే ఈ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు కావున ఈ నెల 19 నుండి 30 తేదీ వరకు ప్రతి ఒక్కరు ఈ పథకంలో రెండు రోజులు చేసుకోవాలని అధికారులతో వచ్చినప్పుడు పూర్తి వివరాలు ఇచ్చి పెళ్లి చేసుకొని రాష్ట్ర ప్రభుత్వ పథకంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఎఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్,జిల్లా కోశాధికారి భక్తవత్సలం, నరాల రత్నాకర్ ఉపాధ్యక్షులు కొడపు శరత్ కుమార్, రత్నాకర్ గౌడ్, తర చాంద్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా ౘ అధ్యక్షులు యాదగిరి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బెన్సన్ రాజు,సీనియర్ నాయకులు,కార్పొరేటర్ లు ప్రవీణ్ గౌడ్,నరేందర్, అర్బన్ ౘ×= కో ఆర్డినేటర్ అబ్దుల్ వహీద్,మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జెండా బాలాజీ చైర్మన్ లవంగ ప్రమోద్, పోల ఉష, విజయలక్ష్మి, అపర్ణ,నరేందర్ గౌడ్,బంటు బలరాం, కుద్దుస్, రఘు,మల్యాల గోవర్ధన్, సాయి కుమార్,గణేష్,ప్రవీణ్,అఫ్సర్, మిన్హాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

కూనీపూర్ లో భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్

- పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం

- ఉత్తమ పనితీరు కనబర్చిన సర్వేయర్లకు నగదు పారితోషికాలు



నిజామాబాద్, నవంబర్ 14 :(విజన్ ఆంధ్ర) జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేసే సమయంలోనే సమాంతరంగా ప్రభుత్వ భూముల సర్వేను సైతం చేపట్టి హద్దులను నిర్ణయించి పక్కాగా గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫారెస్టు భూముల సర్వే ప్రక్రియను అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా వేగవంతంగా రీ సర్వే జరిపిన సర్వేయర్లను ఎంపిక చేసి నగదు పారితోషికాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ నెలాఖరు లోపు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించిన వారికి మొదటి బహుమతి కింద రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు, నాలుగు, ఐదవ స్థానంలో ఎంపికైన వారికి రూ.2వేలు, వేయి రూపాయల నగదు పారితోషికం అందజేస్తామని అన్నారు. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సెలవు దినాలలో సైతం రీ సర్వే ప్రక్రియను కొనసాగించాలని, తాను కూడా క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ యజమానులు, రైతులు కూడా భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తద్వారా భూ వివాదాలు సమసిపోయి, రైతులకు వారి భూములపై ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజాగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, వర్ని తహసీల్దార్ ప్రశాంత్, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, గ్రామ పెద్దలు ఉన్నారు.


తల్లిని హత్య చేసిన కుమారుడి అరెస్ట్



మందమర్రి, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : కన్నతల్లిని కుమారుడు కర్రతో కొట్టి హత్య చేసిన ఘటన మందమర్రి పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై గోపతి నరేష్ వివరాల ప్రకారం స్థానిక విద్యానగర్లో ఇల్లు ఖాళీ చేయించే విషయంలో తలెత్తిన వివాదం ఏకంగా హత్యకు దారితీసినట్లు తెలిపారు. పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గాదె సారక్క (65) ను కుమారుడైన గాదె రాజమల్లు రోకలి కర్రతో తలపై బలంగా కొట్టి హత్య చేశారు. ఈ మేరకు నిందితుడు రాయమల్లును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో కేసు నమోదు చేసుకొని రిమాండ్ నిమిత్తం తరలిస్తున్నట్లు ఎస్సై నరేష్ పేర్కొన్నారు.

వనపర్తి రాజీవ్ చౌక్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

- భారత్ సమ్మిట్' పేరుతో దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను నిరసిస్తూ బీజేపీ ఆందోళన



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 14 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్' పేరుతో దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, దేశ అభివృద్ధిని తక్కువ చేసి చూపించే కాంగ్రెస్ వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇతర రాజకీయ అంశాలతో ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదన్నారు. రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఓటు చోరీ అంశంపై రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్లో గందరగోళం సృష్టించేలా ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ఆరోపణలు చేయడం కాకుండా, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకత్వానికి సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వరణాసి కల్పన, బీజేపీ కోశాధికారి బండారు కుమారస్వామి, మాజీ పార్లమెంట్ కో-కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి సరోజ, దళిత మోర్చా సీనియర్ నాయకులు కుమార్, అధికార ప్రతినిధి నక్క మహేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని మధుసూదన్, వాణిజ్య సెల్ కన్వీనర్ కొండోజి గోపీనాథ్, దళిత మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అరవింద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు తిరుపతి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు పవన్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవీన్ సాగర్, యువ మోర్చా నాయకులు వెంకటేష్ నాయక్, పట్టణ కోశాధికారి శ్రీకాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగుల ఉజ్వల భవిష్యత్తుకు బాట వేస్తున్న స్నేహ సొసైటీ.

- స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

- ముఖ్యఅతిథిగా హాజరైన నగర మేయర్ కూరగాయల ఉమారాణి.

- మహనీయుల వేషధారణలో అద్భుత ప్రతిభ కనబరిచిన మానసిక దివ్యాంగులు.





నిజామాబాద్ నవంబర్14:(విజన్ ఆంధ్ర) : మానసిక దివ్యాంగుల ఉజ్వల భవిష్యత్తుకు స్నేహ సొసైటీ బంగారు బాట వేస్తుందని నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ కూరగాయల ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీలోని మానసిక మహనీయుల వేషధారణలో దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించిన తీరు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. చిన్నారుల విన్యాసాలను, వారి ప్రతిభ పాటవాలను ప్రత్యక్షంగా వీక్షించిన వక్తలు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, రాష్ట్ర అభివృద్ధి నేటి బాలల ఉజ్వల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని ఆమె అన్నారు. సాధారణ వ్యక్తుల మాదిరిగా మానసిక దివ్యాంగులు తమ అద్భుత ప్రతిభాపాటవాలను ప్రదర్శించడం వారి ఉన్నతికి నిదర్శనం అన్నారు. మానసికంగా కృంగిపోతున్న వారిలో స్నేహ సొసైటీ ముందుకు వచ్చి వారికి సేవలు అందిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కి సంబంధించిన మానసిక దివ్యాంగులు దేశభక్తి గీతాలు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమ అనంతరం మానసిక దివ్యాంగులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, వినయ, టాటా ఏఐఏ కు సంబంధించిన ప్రతినిధులు శ్రావణి నరేష్ రావు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో భూభారతి రీ-సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్



నిజామాబాద్ నవంబర్14:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ జక్రాన్‌పల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న భూభారతి రీ-సర్వే ప్రక్రియను ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా పరిశీలించారు. శనివారం గ్రామానికి చేరుకున్న ఆయన సర్వే బృందం చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

భూముల కొలతలు, రికార్డుల నమోదు..

భూముల కొలతలు, రికార్డుల నమోదు, రైతుల నుంచి సేకరిస్తున్న వివరాలను సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. రీ-సర్వేలో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రోజువారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట ఒకటి.. రసీదు మరొకటి...

- రసీదులో కోత.. డబ్బులడిగితే అవమానం!

- గౌరీ శంకర్ మిల్లు ఎదుట రైతు కన్నెర్ర

- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలకు డిమాండ్





పెన్‌పహాడ్,నవంబర్ 14(విజన్ ఆంధ్ర): ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి వెళ్లిన రైతుకు అన్యాయం జరిగిందన్న ఆరోపణలు పెన్‌పహాడ్ మండలంలో చర్చనీయాంశంగా మారాయి. మండల పరిధిలోని మాచారం గ్రామ శివారులో గల గౌరీ శంకర్ రైస్ మిల్లులో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, గుడిబండ తండాకు చెందిన భూక్య వీరేందర్ నాయక్ అనే రైతు శనివారం మిల్లు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత రైతు విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 3వ తేదీన తాను సదరు మిల్లులో ధాన్యం విక్రయించగా క్వింటాకు రూ. 3,700 ఇస్తామని తొలుత మాట ఇచ్చారని తెలిపారు. అయితే రసీదు మాత్రం రూ. 3,650 కే ఇచ్చారని, దీనిపై ప్రశ్నించగా నగదు చెల్లించే రోజున మాట్లాడుకున్న ప్రకారమే రూ. 3,700 చొప్పున కలిపి ఇస్తామని యాజమాన్యం నమ్మబలికిందని పేర్కొన్నారు. తీరా డబ్బుల కోసం శనివారం మిల్లుకు వెళ్లగా, రసీదులో ఉన్న ప్రకారం రూ. 3,650 మాత్రమే చెల్లిస్తామని, ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ సిబ్బంది తనపట్ల అత్యంత దురుసుగా ప్రవర్తించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అయ్యప్ప మాల ధరించానన్న గౌరవం కూడా లేకుండా తనను అవమానపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించారు. ఇతర మిల్లులన్నింటిలో సీసీ (కటింగ్) కింద రూపాయి మాత్రమే తీసుకుంటుండగా, ఈ మిల్లులో మాత్రం రూపాయిన్నర చొప్పున అదనపు కోతలు విధిస్తున్నారని తెలిపారు. పక్క మిల్లులలో క్వింటాకు రూ. 3,900 వరకు ధర చెల్లిస్తుంటే, ఇక్కడ మాత్రం తేమ శాతం సాకుతో తక్కువ ధర కట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినా సివిల్ సప్లై, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సదరు మిల్లు రికార్డులను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని వీరేందర్ నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తోటి రైతులతో కలిసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాగా, ఈ ఆరోపణలపై మిల్లు యాజమాన్యం వివరణ తెలియాల్సి ఉంది.

చిన్నారుల చిరునవ్వులతో నెహ్రూ జయంతి వేడుక - బాలల దినోత్సవం ఘనం





ములుగు మండలం, రాయినిగూడెం:లి దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని జరుపుకునే జాతీయ బాలల దినోత్సవాన్ని రాయినిగూడెం గ్రామ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి సర్పంచ్ ఈసం సునీత స్వామి, గ్రామ కార్యదర్శి గుంట శ్రీ తేజ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన ఆటలు, పాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత స్వామి మాట్లాడుతూ, చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమని, పిల్లలే దేశ భవిష్యత్తు అని నమ్మిన మహనీయుడన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటల్లోనూ ప్రతిభ కనబరచాలని, క్రీడలు మానసికోల్లాసానికి, శరీర దృఢత్వానికి దోహదం చేస్తాయని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి శ్రీ తేజ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బిడ్డ చదువులో, క్రీడల్లో ముందుండాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం పెద్దల బాధ్యత అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల సంక్షేమానికి పంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ సునీత స్వామి, కార్యదర్శి శ్రీ తేజల ఆధ్వర్యంలో గ్రామంలో విద్య, పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. చిన్నారుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్న తీరుపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తె. యూ. లో 'నషా ముక్త్ భారత్ అభియాన్'పై అవగాహన కార్యక్రమం - సైకిల్ యాత్రకు ఘన స్వాగతం



నిజామాబాద్ నవంబర్14:(విజన్ ఆంధ్ర) యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడి, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (NSS Cell), NSS యూనిట్IV ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని నవంబర్ 13న తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 62 ఏళ్ల సామాజిక కార్యకర్త, సైక్లిస్ట్ శ్రీమతి ఇందుకూరి విజయలక్ష్మి ముఖ్య ఆకర్షణగా నిలిచారు. భీమవరం నుంచి న్యూఢిల్లీ వరకు సుమారు 3,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టి, దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్న ఆమెను విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వవిద్యాలయానికి ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయ చీఫ్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని హితవు పలికారు. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ ఆరిఫ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన సమస్యలు, ఆరోగ్యపరమైన నష్టాలు, యువత భవిష్యత్తుపై పడే ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం తరఫున ఏఎస్ఐ శ్రీనివాస్ మరియు వారి బృందం ప్రత్యేకంగా ప్రదర్శించిన వీధి నాటికలు మరియు పాటలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను చక్కగా వివరించాయి. అనంతరం సైకిల్ యాత్రికురాలు శ్రీమతి ఇందుకూరి విజయలక్ష్మి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, తన సైకిల్ యాత్ర అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా 62 ఏళ్ల వయస్సులోనూ యువతలో చైతన్యం తీసుకురావడానికి సుమారు 3,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని అధ్యాపకులు ఆమెను అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా నవంబర్ 14వ తేదీ ఉదయం తెలంగాణ విశ్వవిద్యాలయం నాగ్‌పూర్ గేట్, డిచ్‌పల్లి నుంచి డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ వరకు 'నషా ముక్త్ భారత్ అభియాన్' సైకిల్ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్ర ద్వారా మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం, యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక బాధ్యత మరియు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చైతన్యం కల్పించే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం చీఫా యూనిట్×ు ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ నర్సయ్య చెలిమెల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, చీఫా వాలంటీర్లు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "మత్తు పదార్థాలకు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి (ఘుం చీశ్ శీ ణతీబస్తం, ఘుం "వం"శీ ాఱటవ)" అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి తన జీవితంలో ఆచరించాలని హితవు పలికారు.

కత్తులతో దాడి కేసులో ఏడుగురు అరెస్ట్!

- రియల్ ఎస్టేట్ వ్యాపారిపై హత్యాయత్నం..

పాత కక్షలే కారణం

- రూ.10 లక్షల సుపారీతో హత్యకు కుట్ర..

దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు

- రెండు కత్తులు, సుత్తి, ద్విచక్ర వాహనం స్వాధీనం

జగద్గిరిగుట్ట, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో ఏడుగురు నిందితులను జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పాత కక్షలు, వ్యక్తిగత విభేదాలే ఈ దాడికి కారణమని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నేరానికి ఉపయోగించిన రెండు కత్తులు, ఒక సుత్తితో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట ప్రాంతానికి చెందిన బోయి కిషన్ (44) కాలనీ అధ్యక్షుడిగా, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కొనసాగుతున్నారు. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి 12.55 గంటల సమయంలో ఆయన తన కార్యాలయంలో ఉండగా ముగ్గురు వ్యక్తులు లోపలికి ప్రవేశించి కత్తులతో తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ప్రత్యేక బృందాలతో నిందితుల గుర్తింపు

ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష, పరోక్ష సాక్షుల సమాచారాన్ని సేకరించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మొదట గుర్తించిన నిందితులతో పాటు, దాడిలో ప్రమేయం ఉన్న మరో నలుగురిని కూడా గుర్తించారు. నవంబర్ 13న ఎల్లంపేట, బొరబండ, బోయిన్‌పల్లి తదితర ప్రాంతాల్లో వారిని అదుపులోకి తీసుకున్నారు.

రూ.10 లక్షల సుపారీతో హత్యకు కుట్ర

బాధితుడు బోయి కిషన్, ప్రధాన నిందితుడు రవీందర్ మధ్య గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన పరిచయం ఉంది. అయితే అనంతరం వ్యక్తిగత విభేదాలు ఏర్పడి ఇద్దరి మధ్య కక్షలు పెరిగాయి. ఈ పాత కక్షల నేపథ్యంలో రవీందర్, మహేష్‌తో కలిసి కిషన్‌ను హత్య చేయడానికి కుట్ర పన్నినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఇందుకోసం రూ.10 లక్షల సుపారీ ఇచ్చి కత్తులతో దాడి చేయడానికి పథకం రూపొందించినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

అరెస్టయిన నిందితుల వివరాలు:

1. గోపాల్ రవీందర్ (33) ఎల్లంపేట, జగద్గిరిగుట్ట.
2. ముజాహిద్ పాషా (33) బొరబండ, హైదరాబాద్.
3. అబ్దుల్ (40) బోయిన్‌పల్లి, సికింద్రాబాద్.
4. మహమ్మద్ ఖాన్ (25) గోల్కొండ, హైదరాబాద్.
5. అబ్దుల్ ఫారూఖ్ (29) బోడుప్పల్, సికింద్రాబాద్.
6. దుర్గాడి మహేష్ (30) ఎల్లంపేట, జగద్గిరిగుట్ట.
7. రాజశేఖర్ సాయికుమార్ (27) ఎల్లంపేట, జగద్గిరిగుట్ట.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

1. రెండు కత్తులు.
2. ఒక సుత్తి.
3. ఒక ద్విచక్ర వాహనం.

ఏడుగురు నిందితులను అరెస్టు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పోలీసులు వెల్లడించారు.

49 ఏళ్ల గాథ.. తరతరాల గర్వం!!

- నిన్నటి శ్రమ.. నేటి కీర్తి.. రేపటి స్వర్ణోత్సవం

- పవర్ టు ది పీపుల్.. ప్రైడ్ ఆఫ్ రామగుండం

- ఉద్యోగులే సంస్థకు ఊపిరి

- దేశ ప్రగతికి రామగుండం విద్యుత్ వెలుగులు

- ఈడీ ఫైజ్ తయ్యాబ్





పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): చీకట్లను చీల్చుతూ దక్షిణ భారతదేశానికి అలుపెరగని వెలుగులు పంచుతున్న విద్యుత్ దేవాలయం ఎన్టీపీసీ రామగుండం, తన 49వ వసంతంలోకి అడుగుపెట్టింది. శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ భవనం లాన్ సాక్షిగా జరిగిన ఈ ఆవిర్భావ వేడుక... కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, తరతరాల చెమట, త్యాగం, అనుబంధాల కలయికతో కూడిన ఒక మహా కుటుంబ సంబరంగా ఆవిష్కృతమైంది.

ఉదయపు లేలేత సూర్యకిరణాల మధ్య ప్రాజెక్ట్ హెడ్ ఫైజ్ తయ్యాబ్ (ఈడీ & హెచ్‌ఓపీ - ఆర్&టీ), వారి సతీమణి తజీన్ జావేద్ (ప్రెసిడెంట్, డీఎంఎస్), తెలంగాణ సీజీఎం (ఓ&ఎం), ఇతర జనరల్ మేనేజర్లు వేదిక వద్దకు చేరుకోగానే అక్కడి వాతావరణం ఒక్కసారిగా కోలాహలంగా మారింది. హోదాలు, అంతస్తులకతీతంగా అధికారులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరూ 'మన సంస్థ' అనే ఒకే భావనతో, ఆత్మీయ పలకరింపులతో ఒక్కచోట చేరడం ఈ వేడుకకే అసలైన వన్నె తెచ్చింది.

బెలూన్ల రెక్కలపై స్వర్ణోత్సవ స్వప్నం!

నింగికెగిసిన రంగుల కలలు..

రెపరెపలాడిన గర్వపతాకం

మనసులను తట్టిలేపే ఎన్టీపీసీ గీతాలాపన మధ్య సంస్థ జెండా ఆవిష్కరణతో వేడుకకు ఘనంగా అంకురార్పణ జరిగింది. 49 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కేక్ కట్ చేసి, ఆకాశంలోకి రంగురంగుల బెలూన్లను ఎగరవేశారు. నింగిలోకి దూసుకెళ్లిన ఆ బెలూన్లు... రాబోయే స్వర్ణోత్సవ (50వ) మైలురాయి వైపు సంస్థ వేస్తున్న వేగవంతమైన అడుగులకు సజీవ ప్రతీకలుగా నిలిచాయి.

కార్మిక సంఘాల గొంతుకగా ఆవిర్భావ వేడుక!

ఈ సందర్భంగా ఎన్టీపీసీ కార్మిక్ సంఘ్ (బీఎంఎస్), మజ్దూర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ), ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, నియర్ ప్రతినిధులు వేదికపై తమ దశాబ్దాల అనుబంధాన్ని పంచుకున్నారు. సెంట్రల్ ఎస్సీబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా, సీజీఎం (ఓ&ఎం) తెలంగాణ ఎస్టీపీపీ, జీఎం (ఓ&ఎం) రామగుండం తదితరులు ఈ చారిత్రాత్మక ఘట్టం ప్రాధాన్యతను వివరిస్తూ ఉద్యోగుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపారు.

మీ చెమట చుక్కలే మా కీర్తి పతాకలు: ఈడీ ఫైజ్ తయ్యాబ్

ముఖ్య అతిథిగా ప్రసంగించిన ఈడీ & హెచ్‌ఓపీ ఫైజ్ తయ్యాబ్ మాటల్లో సంస్థ పట్ల గల గర్వం, ఉద్యోగుల పట్ల అపారమైన ప్రేమ ప్రతిధ్వనించాయి. '49 ఏళ్ల ఈ ప్రస్థానం సామాన్యమైనది కాదు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌లో మనం సృష్టిస్తున్న రికార్డులు, సామాజిక సేవ (సీఎస్ఆర్) ద్వారా పేదల జీవితాల్లో నింపుతున్న వెలుగులు, జాతీయ స్థాయిలో మనకు దక్కుతున్న ప్రతి పురస్కారం వెనుక మీ అందరి చెమట, నిబద్ధత దాగి ఉన్నాయి. ఉద్యోగులే ఈ సంస్థకు అసలైన బలం, ఊపిరి' అంటూ ఆయన చేసిన భావోద్వేగ ప్రసంగం అందరి హృదయాలను కదిలించింది. దేశ ప్రగతి చక్రంలో ఇంధనమై నిలుస్తున్న రామగుండం కీర్తి పతాకం భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చివరిగా వందన సమర్పణతో ఈ మధుర ఘట్టానికి తెరపడింది. క్యాలెండర్‌లో మరో ఏడాది మారినా... కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఎన్టీపీసీ రామగుండం కుటుంబం యొక్క ఐక్యత, ఆత్మగౌరవం మాత్రం ఎప్పటికీ చెక్కుచెదరవని ఈ 49వ ఆవిర్భావ వేడుక మరోసారి చాటిచెప్పింది.

కోమటికుంట చెరువు హద్దులపై హైకోర్టు కొరడా!

- రీ-సర్వేకు పది రోజుల్లో రికార్డులివ్వాలి

- నిర్లక్ష్యం చేస్తే అధికారులపై


చర్యలు తప్పవని హెచ్చరిక

- వాసవి 8, 9 బ్లాకుల ఆక్రమణ

ఆరోపణలపై మళ్లీ సర్వేకు రంగం సిద్ధం

- నవంబర్ 25కు తదుపరి విచారణ..

పిటిషనర్ ఆకుల సతీష్ న్యాయపోరాటం


HIGH COURT FOR THE STATE OF TELANGANA : HYDERABAD

MAIN CASE: C.C. No.1690 of 2026

PROCEEDING SHEET





కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): కోమటికుంట చెరువు పరిరక్షణ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ హద్దుల నిర్ధారణకు అవసరమైన భూ రికార్డులను పది రోజుల్లోగా అందించాలని సంబంధిత శాఖలను ఆదేశించింది. గడువులోగా పత్రాలు సమర్పించకపోతే బాధ్యులైన అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీంతో బాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు (లేక్ ఐడీ: 2822) హద్దుల పునఃపరిశీలన, రీ-సర్వే ప్రక్రియకు మార్గం సుగమమైంది.

కోర్టు ఆదేశాల అమలులో జాప్యం

కోమటికుంట చెరువు పరిధిలో వాసవి ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థకు చెందిన 8, 9 బ్లాకులపై ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ ఆక్రమణ ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చెరువు అసలు హద్దులను నిర్ధారించి రీ-సర్వే నిర్వహించాలని కోరుతూ పిటిషనర్ ఆకుల సతీష్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఆయన తరఫున న్యాయవాది శ్రావణ్ కుమార్ రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు. గతంలో ఔా.చీశీ.35954 శీట 2024లో 07-07-2025న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మూడు నెలల్లోగా సంబంధిత శాఖల సమన్వయంతో రికార్డులను పరిశీలించి, ప్రభావితులకు నోటీసులు జారీ చేసి రీ-సర్వే పూర్తి చేయాల్సి ఉంది.

రికార్డుల కోసం నణ=ూూ లేఖలు

హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా HYDRAA 23-04-2026న అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), ఎవీణూా, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బాచుపల్లి తహసీల్దార్‌లకు లేఖలు రాసింది. అవసరమైన భూ రికార్డులు, పత్రాలు, సర్వే నివేదికలను కోరింది. అయితే సంబంధిత శాఖల నుంచి రికార్డులు అందకపోవడంతో రీ-సర్వే ప్రక్రియ ముందుకు సాగడం లేదని నణ=ూూ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

పది రోజుల్లో రికార్డులివ్వాలి


ఈ వ్యవహారంపై 11-11-2026న జ.జ.చీశీ.1690 శీట 2026లో విచారణ చేపట్టిన హైకోర్టు ఎవీణూా, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు కోమటికుంట చెరువుకు సంబంధించిన భూ రికార్డులు, అవసరమైన పత్రాలను పది రోజుల్లోగా HYDRAAకు అందించాలని ఆదేశించింది. ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవని స్పష్టం చేసింది. తదుపరి విచారణను నవంబర్ 25కు వాయిదా వేసింది.

అసలు రికార్డులతోనే హద్దుల నిర్ధారణ

కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ హద్దులను సేత్వార్, టిప్పన్, ఎఫ్ఎంబీ, పాత గ్రామ సర్వే మ్యాప్‌లు తదితర అసలు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా పారదర్శకంగా నిర్ధారించాలని పిటిషనర్ ఆకుల సతీష్ కోరుతున్నారు. వాసవి 8, 9 బ్లాకులతో పాటు చెరువు పరిధిలోని ఇతర ప్రాంతాల్లో ఆక్రమణలు ఉన్నాయనే ఆరోపణలపై నిష్పక్షపాతంగా రీ-సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని చెరువును పూర్తిస్థాయిలో పరిరక్షించాలని ఆయన కోరుతున్నారు.

నాగారంలో ఘనంగా అయ్యప్ప స్వామి పూజలు

- పాల్గొన్న మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



కీసర, నవంబర్ 14, విజన్ ఆంధ్ర : నాగారం డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దీక్ష ఆధ్యాత్మిక క్రమశిక్షణకు, ఐక్యతకు నిదర్శనమని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అయ్యప్ప మాలధారులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు

- మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన డిసిఓ: పద్మ

- ఆ గ్రామాల రైతుల ధాన్యం కొనేదెవరు..? అనే కథనానికి స్పందన





విజన్ ఆంధ్ర ఎఫెక్ట్




చిలిపిచేడ్ నవంబర్ 14 విజన్ ఆంధ్ర: ఆ గ్రామాల రైతుల ధాన్యం కొనేదెవరు..? అనే శీర్షికతో బుధవారం నాడు విజన్ ఆంధ్ర దినపత్రికలో వెలువడిలా కథనానికి స్పందించిన మెదక్ జిల్లా డిసిఓ పద్మ బుధవారం నాడు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ఏ గ్రామాలలో అయితే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదో ఆ గ్రామ రైతుల ధాన్యం నిలువలను తెలుసుకొని ప్రాథమిక సహకార సంఘం సోమక్కపేట చైర్మన్ ధర్మారెడ్డి, సీఈఓ దత్తాత్రిలకు ఆయా గ్రామాలలో కొనుగోలు సెంటర్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించగా శనివారం నాడు మండలంలోని ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి గ్రామాలలో పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చైర్మన్ ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా మండలంలో మిగిలిపోయిన కొనుగోలు కేంద్రం గంగారం గ్రామంలో ఇదివరకు మండల ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహించే వాళ్ళని అది కూడా ఐకెపి వారితో త్వరలోనే ప్రారంభించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రవీణ్ రెడ్డి, యశోద, రాములు, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మండల నాయకులు అశోక్ రెడ్డి, సంఘు గౌడ్, ఎంసి విట్టల్, పరశురాం రెడ్డి, వీరస్వామి,హనుమంతు, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ సీఈవో దత్తాత్రి, సిబ్బంది నరసింహులు, మల్లేశం రైతులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందం తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు.



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 14(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ డివిజన్ లో స్కానింగ్ సెంటర్ తనిఖీల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన ఫారం-ఎఫ్ రికార్డులు, ఆడిట్ వివరాలు, స్కానింగ్ యంత్రాలు మరియు ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షల ద్వారా లేదా ఇతర గర్భధారణకు సంబంధించిన వైద్య పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు లింగాన్ని (ఆడ లేదా మగ) నిర్ధారించడం, తెలియజేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీపీఎన్‌డీటీ చట్టం-1994 నిబంధనలను ఉల్లంఘించి లింగ నిర్ధారణ చేసినా, లింగ వివరాలను వెల్లడించినా, తెలుసుకున్నా లేదా ఈ చర్యలకు సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధించే అవకాశం ఉందని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఫారం-ఎఫ్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జలిత, మనోహర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



కీసర, నవంబర్ 14, విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 51 వేల చెక్కును గోధుమ కుంటకు చెందిన వంగేటి వెంకటరెడ్డికి శనివారం మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ మంచాల రాజలింగం, నాయకులు వి మహేందర్ రెడ్డి, ఎస్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ పొలిటికల్ మాస్టర్ ప్లాన్!!

- సంక్షేమ బాణం, గ్లోబల్ విజన్

- సంక్షేమంతో సెంటిమెంట్.. అభివృద్ధితో అసెంట్

- పింఛన్లు, రూ.5 లక్షల బీమా భరోసా

- గ్లోబల్ వేదికపై తెలంగాణ విజన్

- గులాబీ కంచుకోటపై హస్తం గురి

- ఇందిరమ్మ జయంతి వేళ రాజకీయ వేడి



హైదరాబాద్ (పొలిటికల్ డెస్క్), నవంబర్ 14: రాజకీయాల్లో టైమింగ్, ఎమోషన్ఈ రెండూ సరిగ్గా కుదిరితే ఏ ప్రభుత్వమైనా తిరుగులేని శక్తిగా మారుతుంది. సరిగ్గా మూడేళ్ల పాలనా మైలురాయికి చేరుకుంటున్న వేళ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి 'సెంటిమెంట్ G డెవలప్‌మెంట్' అనే డబుల్ ఇంజన్ వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు.

పింఛన్ల 'ఆసరా'తో గ్రామీణ గుండెల్లోకి..!



గ్రామీణ తెలంగాణలో ఓటు బ్యాంకును శాసించే అతిపెద్ద అస్త్రం పింఛన్లు. కొత్త పింఛన్ల విడుదల, పెంపు దిశగా ప్రభుత్వం వేస్తున్న అడుగులు వికలాంగులు, వితంతువుల కళ్లలో కొత్త వెలుగులు నింపుతున్నాయి. ఇంటి పెద్ద కొడుకులా నెలకు అందే ఆ భరోసా, గ్రామాల్లో కాంగ్రెస్ పట్ల ఉన్న అసంతృప్తిని చెరిపేసి, మళ్ళీ ప్రజా ఆదరణను కూడగట్టే 'మాస్టర్ స్ట్రోక్'గా మారనుంది.

బీమా ధీమా.. ఆటో అన్నలకు 'ఇందిరమ్మ' నీడ!

కష్టజీవుల కన్నీళ్లు తుడిచేలా ప్రభుత్వం ప్రకటించిన రెండు పథకాలు ఇప్పుడు హాట్ టాపిక్:

ఇంటింటా ఇందిరమ్మ కుటుంబ బీమా!

ఇంటి పెద్దకు ఏదైనా జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించడం ఒక ఎమోషనల్ టచ్. ఇది కేవలం పథకం కాదు, ప్రతి పేద ఇంటికి ప్రభుత్వం ఇస్తున్న 'అభయ హస్తం'.

ఆటో డ్రైవర్లకు సొంత ఇళ్లు!

అద్దె ఇళ్ల కష్టాలతో, ట్రాఫిక్ రణగొణధ్వనుల మధ్య జీవితాన్ని నెట్టుకొస్తున్న ఆటో అన్నలకు సొంత గూడు కల్పించడం సంచలన నిర్ణయం. నిన్నటి దాకా ఉచిత బస్సు పథకంతో కొంత దూరమైన ఆటో డ్రైవర్ల వర్గాన్ని, ఈ ఒక్క నిర్ణయంతో రేవంత్ ప్రభుత్వం మళ్ళీ తన వైపుకు తిప్పుకుంటోంది.

గ్లోబల్ సమ్మిట్ టు సిద్దిపేట సభ!

'చక్రం' తిప్పుతున్న సీఎం!


ఒకవైపు 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పట్టణ, యువత వర్గాలకు 'విజన్' చూపిస్తున్న రేవంత్ రెడ్డి.. మరోవైపు ప్రత్యర్థుల కంచుకోట అయిన సిద్దిపేట గడ్డపై నవంబర్ 19న భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్నారు. ఇందిరా గాంధీ జయంతి వేళ, గులాబీ పార్టీకి గుండెకాయ లాంటి సిద్దిపేట నుంచే 'కుటుంబ బీమా' పథకానికి శ్రీకారం చుట్టడం ద్వారా రాజకీయ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు. ఒకవైపు ప్రపంచ స్థాయి సమ్మిట్లతో 'ఫ్యూచర్ స్టేట్' బ్రాండింగ్, ఇంకోవైపు ఆటో డ్రైవర్లు, పేద కుటుంబాల గుండెలను తాకే సంక్షేమ పథకాలు. ఈ రెండింటి సమన్వయంతో రేవంత్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో తన పట్టును మరింత బిగిస్తున్నారు. ఈ జోష్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగులేని ఇంధనంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

- గడ్డం సంతోష్ రాజ్

స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర

యాదగిరిగుట్టలో నవంబర్ 20 నుండి 22 వరకు ఘనంగా కార్తీకోత్సవం

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 14, విజన్ ఆంధ్ర:



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈ ఏడాది కార్తీకోత్సవం2026ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మరియు దేవస్థానం సంయుక్తంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. నవంబర్ 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

కార్తీక మాసం అంటేనే భక్తికి, ఆధ్యాత్మికతకు, దీపాల కాంతికి ప్రతీక. తెలుగు ప్రజల జీవితంలో కార్తీక మాసానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు, దీపదానాలు, పుష్పార్చనలు ఎంతో పవిత్రమైనవిగా భావిస్తారు. అటువంటి పవిత్రమైన కార్తీక మాసంలో యాదగిరిగుట్టలో జరిగే కార్తీకోత్సవం భక్తులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుంది.

కార్తీక మాస పవిత్రతను, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పడంతో పాటు, భారతీయ సనాతన ధర్మ సంప్రదాయాలు, భక్తి సంస్కృతి, కళలు మరియు సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కేవలం పూజలు, పునస్కారాలకే పరిమితం కాకుండా, భక్తి, సంగీతం, నృత్యం, సంస్కృతి అన్నింటినీ కలిపి ఒక సమగ్రమైన ఆధ్యాత్మిక వేదుకగా ఈ ఉత్సవాలను రూపొందించారు.

ఈ సందర్భంగా విశేష ధార్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి సంగీత విభావరి, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు మరియు వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలే విధంగా కార్యక్రమాలను తీర్చిదిద్దారు.

మొదటి రోజు నవంబర్ 20, శుక్రవారం: కోటి పుష్పార్చన మహోత్సవం

ఉత్సవాల తొలి రోజైన నవంబర్ 20న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో కోటి పుష్పార్చన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ విశిష్ట ధార్మిక కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, వేద పండితులు పాల్గొని, స్వామివారి దివ్యనామాలను స్మరిస్తూ పుష్పాలతో విశేష అర్చన నిర్వహిస్తారు. కోటి పుష్పాలతో స్వామివారిని అర్చించడం అనేది అత్యంత అరుదైన, మహత్తరమైన సేవగా భావిస్తారు. భక్తులందరి తరపున జరిగే ఈ అర్చనలో ప్రతి పుష్పం ఒక ప్రార్థనగా, ప్రతి నామస్మరణ ఒక ఆశీర్వాదంగా మారనుంది.

రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, సర్వతోముఖాభివృద్ధి, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం, కరువు పరిస్థితులు తలెత్తకుండా రాష్ట్రాన్ని కాపాడటం, వ్యవసాయ రంగం సుభిక్షంగా వర్ధిల్లడం మరియు ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని శ్రీ స్వామివారిని ప్రార్థిస్తూ ఈ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రైతులు సంతోషంగా ఉండాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలని చేసే ఈ ప్రార్థనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక ప్రవచనం మరియు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగుతాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ మడుగుల నాగఫణి శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులకు ఎంతో మార్గదర్శకంగా ఉండనుంది. ఆయన ప్రవచనంలో ధర్మం, భక్తి, జీవన విలువల గురించి సరళమైన భాషలో, హృదయానికి హత్తుకునే విధంగా వివరించనున్నారు.

అనంతరం శ్రీమతి తేలు విజయ బృందం భక్తి సంగీత విభావరి నిర్వహించనున్నారు. భక్తి గీతాల మాధుర్యంతో, సంగీతం యొక్క ఆధ్యాత్మిక శక్తితో యాదగిరిగుట్ట వాతావరణం మొత్తం భక్తిమయం కానుంది.

రెండవ రోజు నవంబర్ 21, శనివారం: ప్రత్యేక సంగీత విభావరి

రెండవ రోజైన నవంబర్ 21న సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ ఆర్.పి. పట్నాయక్ సంగీత దర్శకత్వంలో ప్రత్యేక సంగీత విభావరిని నిర్వహించనున్నారు.

భక్తి భావనను సంగీత మాధుర్యంతో మేళవిస్తూ, కళాత్మక అభిరుచిని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సంగీతం అంటే కేవలం వినోదం మాత్రమే కాదు, అది మనసును ప్రశాంతపరిచి, భగవంతుని వైపు నడిపించే ఒక సాధనం. అదే భావనతో ఈ విభావరి సాగనుంది. సంగీతం, ఆధ్యాత్మికత, కళాత్మకతల సమ్మేళనంగా ఈ విభావరి భక్తులకు ప్రత్యేక అనుభూతిని అందించనుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఆస్వాదించే విధంగా పాటలను ఎంపిక చేశారు.

మూడవ రోజు నవంబర్ 22, ఆదివారం: శాస్త్రీయ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు

ఉత్సవాల ముగింపు రోజైన నవంబర్ 22న సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక శాస్త్రీయ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర విశిష్ట కళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే వైవిధ్యభరితమైన నృత్య ప్రదర్శనలు ఈ రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఈ రోజున మూడు ప్రధాన ప్రదర్శనలు ఉంటాయి. మొదటిది రుద్రాక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన. ఒడిస్సీ నృత్యం యొక్క లాలిత్యం, అభినయం భక్తులను మంత్రముగ్ధులను చేయనుంది.

రెండవది పరంపర సంస్థ ఆధ్వర్యంలో అభినేత్రి బృందం ప్రదర్శించే తెలంగాణ ఆలయాల వైభవంపై ప్రత్యేక నృత్య రూపకం. తెలంగాణలోని ప్రాచీన దేవాలయాల గొప్పతనాన్ని, వాటి చరిత్రను నృత్య రూపంలో చూపించడం ఈ ప్రదర్శన ప్రత్యేకత.

మూడవది కళాకృష్ణ బృందం ప్రదర్శించే పేరిణి నృత్యం. తెలంగాణకు చెందిన పేరిణి నృత్యం వీరత్వానికి, భక్తికి ప్రతీక. డమరుక నాదం, లయబద్ధమైన అడుగులతో ఈ ప్రదర్శన ఉత్సవాలకు గొప్ప ముగింపును ఇవ్వనుంది.

ఈ ప్రత్యేక నృత్య రూపకాలు రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాల చరిత్ర, శిల్పకళా వైభవం, ఆధ్యాత్మిక విశిష్టత, సంప్రదాయాలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ఆవిష్కరించనున్నాయి. తెలంగాణ సంప్రదాయాల గొప్పతనాన్ని, రాష్ట్ర ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక అస్తిత్వంలో వాటి విశిష్ట స్థానాన్ని ప్రతిబింబించనుంది.

భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

కార్తీకోత్సవం2026ను ఒక విశిష్ట ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకగా నిర్వహించడం ద్వారా భక్తులలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పడం, భారతీయ ధర్మ సంప్రదాయాలు మరియు సాంస్కృతిక విలువలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా, ప్రముఖ కళాకారుల ప్రతిభను పరిచయం చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి విశిష్ట గుర్తింపునిచ్చిన కళా, సాంస్కృతిక వారసత్వాన్ని విస్తృత ప్రజానీకానికి పరిచయం చేయడానికి ఈ ఉత్సవాలు ఒక చక్కని వేదికగా నిలవనున్నాయి.

మూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతంగా, క్రమబద్ధంగా మరియు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మరియు దేవస్థానం పరస్పర సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయి.

భక్తి పారవశ్యం, ఆధ్యాత్మిక పరిమళం, సంగీత మాధుర్యం, శాస్త్రీయ నృత్య కళావైభవం ఈ నాలుగు అంశాల సమ్మేళనంగా కార్తీకోత్సవం2026ను తీర్చిదిద్ది, యాదగిరిగుట్టను మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి వేదికగా నిలపడం ఈ ఉత్సవాల సంకల్పం. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నీళ్ల కోసం రైతుల వినూత్న నిర్ణయం!

- మియాపూర్ లో చెరువు నీళ్ల పంపిణీకి వేలంపాట!

- పంటలు ఎండిపోకుండా కాపాడుకోవడానికి రైతులు తీసుకున్న సామూహిక నిర్ణయం

- గ్రామంలో చర్చనీయాంశంగా మారిన వేలంపాట!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 14 (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గం, చిన్నంబావి మండలం మియాపూర్ గ్రామంలో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ఒక వినూత్నమైన, సామూహిక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఉన్న చెరువులు, కుంటలు, బావుల్లోని నీళ్లను సక్రమంగా, సమర్థవంతంగా వాడుకోవడానికి వేలంపాట విధానాన్ని ఎంచుకున్నారు. ఈ





నిర్ణయం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

మియాపూర్ గ్రామంలో పరిస్థితి ఏమిటి?

మియాపూర్ గ్రామంలో ఈ సీజన్ లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. దీంతో గ్రామంలోని చెరువులు, కుంటల్లో నీటి మట్టం తగ్గిపోయింది. రైతులు వేసిన వరి, పత్తి, మిర్చి, కంది వంటి పంటలకు నీళ్లు అవసరం అయ్యాయి. కరెంటు సరఫరాలో కూడా అంతరాయాలు రావడంతో పంటలకు సకాలంలో నీళ్లు అందించడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గ్రామంలో ఉన్న కొద్దిపాటి నీళ్లను ఎలా వాడుకోవాలి? ఎవరి పంటకు ముందు నీళ్లు ఇవ్వాలి? అనే విషయంలో గ్రామంలో రైతుల మధ్య చర్చలు జరిగాయి. అందరి పంటలు కాపాడుకోవాలనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు, రైతులు కలిసి ఒక నిర్ణయానికి వచ్చారు. గ్రామంలోని నీటి వనరులను వేలంపాట వేసి, ఆ నీళ్లను క్రమబద్ధంగా వాడుకోవాలని నిర్ణయించారు.

వేలంపాట ఎలా జరిగింది?

గ్రామంలో జరిగిన వేలంపాటలో మూడు ప్రధాన నీటి వనరులను రైతులు దక్కించుకున్నారు.

నల్లచెరువు - రూ.2 లక్షలకు
ఊరుకుంట - రూ.1 లక్షకు
ఊరబావి - రూ.81 వేలకు

మొత్తం 10 మంది రైతులు కలిసి ఈ వేలంపాటలో పాల్గొని, ఈ నీటి వనరులను దక్కించుకున్నారు. వేలంపాట ద్వారా వచ్చిన డబ్బును గ్రామ అభివృద్ధికి, చెరువుల నిర్వహణకు, మోటర్ల నిర్వహణకు వాడుకోవాలని గ్రామస్తులు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

రోజుకు రూ.7 వేలు - మోటర్ల నిర్వహణ ఖర్చు!

వేలంపాటలో నీళ్లు దక్కించుకున్న రైతులు, ఆ నీళ్లను మోటర్ల ద్వారా పొలాలకు ఎత్తిపోయడానికి రోజుకు రూ.7 వేలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ డబ్బు మోటర్లకు డీజిల్, కరెంటు, నిర్వహణ ఖర్చుల కోసం, వేలంపాటలో పెట్టిన డబ్బును భర్తీ చేసుకోవడానికి వసూలు చేస్తున్నామని ఆ రైతులు చెబుతున్నారు. పంటలకు నీళ్లు అవసరమైన రైతులు ఈ మొత్తాన్ని చెల్లించి, నీళ్లు తీసుకుంటున్నారు.

ఆయకట్టు రైతుల విజ్ఞప్తి!

అయితే వేలంపాటలో నీళ్లు దక్కించుకున్న రైతులు నీళ్లన్నీ వాడుకోవడంతో ఆయకట్టు కింద ఉన్న రైతులకు నీళ్లు అందడంలో ఇబ్బందులు వస్తున్నాయని కొందరు రైతులు చెబుతున్నారు. ఆయకట్టు కింద ఉన్న పంటలు కూడా ఎండిపోకుండా చూడాలని, చెరువు నీళ్లను అందరికీ సమానంగా, న్యాయంగా పంచాలని వారు కోరుతున్నారు. నీళ్లు కిందకు పోతున్నప్పుడే ఓడిసిపట్టి, చెరువుల్లో నిల్వ చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, భవిష్యత్తులో చెరువుల నిర్వహణపై మరింత శ్రద్ధ పెట్టాలని రైతులు సూచిస్తున్నారు.

కలెక్టర్ కు ఫిర్యాదు - అధికారుల స్పందన!

ఈ విషయంపై ఆయకట్టు రైతులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. చెరువు నీళ్లను అందరికీ న్యాయంగా పంచాలని, వేలంపాట విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనిపై అధికారులు స్పందించి, గ్రామంలో పరిస్థితిని పరిశీలించారు. రైతులందరితో మాట్లాడి, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో శాంతియుత వాతావరణంలో సమస్య పరిష్కారం కావాలని, ఎవరి పంటా నష్టపోకూడదని అధికారులు సూచించారు.

గ్రామస్తుల ఆశ!

మియాపూర్ గ్రామంలో రైతులు ఇప్పుడు అధికారుల వైపు చూస్తున్నారు. చెరువు నీళ్లను అందరికీ న్యాయంగా పంచాలని, కరెంటు సరఫరా సక్రమంగా అందించి, పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరుతున్నారు. గ్రామంలోని రైతులందరూ కలిసి కట్టుగా ఉండి, నీటి వనరులను సమర్థవంతంగా వాడుకుంటే, అందరి పంటలు కాపాడుకోవచ్చని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

మియాపూర్ గ్రామంలో జరిగిన ఈ వేలంపాట ఘటన, నీటి వనరుల నిర్వహణ ఎంత ముఖ్యమో, గ్రామాల్లో నీటి కోసం రైతులు ఎంతగా తపిస్తున్నారో తెలియజేస్తోంది. చెరువులను నింపడం, కాల్వలను శుభ్రం చేయడం, నీటిని ఒడిసిపట్టడం వంటి చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. రైరైతులందరూ కలిసి, నీటిని పొదుపుగా వాడుకుంటూ, ఒకరికొకరు సహకరించుకుంటే ఏ కష్టమైనా అధిగమించవచ్చని మియాపూర్ రైతులు చూపిస్తున్న స్ఫూర్తి, ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.